IN MEDIA PUBLICATION PVT LTD

@vaartanews @mvnewstv www.mivaartanews.com

TGBIL/25/A0512

# మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

ఆదివారం
20 సెప్టెంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :79
పేజీలు : 12 వెల : 5/-



వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857



PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE


## ఎర్రవల్లి భూముల సర్వేలో
# మరో ట్విస్ట్



- 180 ఎకరాలు మావేనంటున్న రైతులు!
- ఎర్రవల్లి 325 సర్వే నంబర్‌పై కొనసాగుతున్న పరిశీలన
- మొత్తం 388 ఎకరాల భూములపై అధికారుల సర్వే
- 180 ఎకరాలు తమవేనంటున్న వెంకటాపూర్ రైతులు
- పాత ఖాస్రా, సేత్వార్ రికార్డులు పరిశీలించాలని డిమాండ్
- ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజ్‌పూర్ హద్దుల పరిశీలన
- రైతులకు నోటీసుల తర్వాత ఎంజాయ్‌మెంట్ సర్వే



# బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం

- 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు'
- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ
- 20వ రోజ్‌గార్ మేళాలో 51 వేలకు పైగా నియామక పత్రాల పంపిణీ
- దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ మేళా

# కొత్త గేట్‌వే విమానాశ్రయం

- వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోంది
- బీఆర్‌ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ విమానాశ్రయం కలను నిజం చేయలేకపోయింది
- వరంగల్ ఎయిర్‌పోర్టుకు పేరు సూచించాలన్న రేవంత్ రెడ్డి
- రెండు పేర్లను సూచించిన సందీప్‌రెడ్డి వంగా
- వరంగల్ మామునూరులో రానున్న కొత్త ఎయిర్‌పోర్టుకు ఏం పేరు పెట్టాలో సూచించాలని రేవంత్‌రెడ్డి కోరారు
- విమానాశ్రయానికి తాను రెండు పేర్లను సూచించాలనుకుంటున్నానని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెలిపారు.



హైదరాబాద్

వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను 3 ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే 2 ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. మామునూరులో రానున్న కొత్త ఎయిర్‌పోర్టుకు ఏం పేరు పెట్టాలో సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటు కోసం చురుగ్గా జరుగుతున్న ప్రక్రియలపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. బీఆర్‌ఎస్ పదేళ్లు - మిగతా 11లో



## దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీ

- విద్యార్థులు ప్రశ్నించడం ఆ సిస్టమ్‌కు ఇష్టం లేదు
- ఆ ఆరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు
- ఛాత్రోం కీ గూంజ్ ప్రచారంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశమంతా ఒక వ్యవస్థ చేతిలో బందీగా ఉందని ఆరోపణలు
- విద్యార్థులు ప్రశ్నిస్తున్నందుకు ఆ సిస్టమ్ వారిని భయపెడుతోందన్న కాంగ్రెస్ నేత

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!

- తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోం
- నగదు మాత్రమే తీసుకుంటాం
- రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే






## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది

- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డోభాల్
- దేశం అద్భుతమైన భవిష్యత్తు వైపు అడుగులేస్తోందని వెల్లడి
- 2047 వరకు ఉన్న సమయం నిజమైన 'అమృత కాలం' అని వ్యాఖ్య



# నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం!
- దేశాన్ని వీడుతున్న నైరుతి రుతుపవనాలు
- సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి తిరోగమనం ప్రారంభం
- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఐఎండీ ప్రకటన

# వ్యవసాయ రంగంలో అనూహ్య మార్పులు



- తెలంగాణపై సూపర్ ఎల్‌నినో ప్రభావం
- తెలంగాణ వ్యవసాయ రంగంపై సూపర్ ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపబోతోంది
- సాగు, దిగుబడులు భారీగా తగ్గనున్నాయి
- ఖరీఫ్ సీజన్ గణాంకాలు భవిష్యత్తు సాగు పద్ధతులకు పాఠంగా నిలుస్తున్నాయని చెప్పవచ్చు

హైదరాబాద్

తెలంగాణలో ప్రధాన ఆహార పంట వరిపై సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా చూపబోతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి పంట, సాగు, విస్తీర్ణం దిగుబడులు గణనీయంగా తగ్గిపోతుండటం రైతుల్లో సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖలు, పౌరసరఫరాల శాఖ గణాంకాల ప్రకారం, గత సంవత్సరం వానాకాలంతో పోలిస్తే ఈసారి ఖరీఫ్ వరిసాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలకుపైగా పడిపోయింది. 2025-26 ఖరీఫ్?లో తెలంగాణ ఆల్?టైం రికార్డుగా 67.57 లక్షల ఎకరాల్లో 148.3 లక్షల టన్నులు ఉత్పత్తి లభించింది. 2025-26 వానాకాలంలో 55 లక్షల 89 వేల 862 ఎకరాల్లో సాగై, 119.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. - మిగతా 11లో



## టీఎంసీ పేరు, గుర్తు వివాదం.. ఈసీ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మమత

- బెంగాల్ ఉపఎన్నికల్లో టీఎంసీ పేరు, గుర్తు వాడొద్దన్న ఈసీ
- ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- పార్టీ గుర్తింపు కోల్పోవడం బాధాకరం

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్
# నిధులు పక్కదారి

- పలు విద్యాసంస్థలపై విజిలెన్స్ తనిఖీలు
- రాజధాని నగరంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు
- బోగస్ అడ్మిషన్లతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారని వివిధ కళాశాలలపై ఆరోపణ
- నేపథ్యంలో విజిలెన్స్ అధికారుల సోదాలు

# సంపాదకీయం

## బ్రిటన్.. కర్మ రిటర్న్స్

రవి అస్తమించని సామ్రాజ్యంగా 19వ శతాబ్దంలో ప్రపంచాన్ని శాసించిన యునైటెడ్ కింగ్‌డమ్ ఇప్పుడు నాలుగు ముక్కలు అయ్యే ముప్పును ఎదుర్కొంటోంది. స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడానికి సిద్ధపడుతుండటమే దీనికి కారణం.

యునైటెడ్ కింగ్‌డమ్.. యూరోప్‌లోని ఓ ప్రధాన దేశంగా, ఒకప్పుడు భారత దేశాన్ని పాలించిన దేశమని చరిత్ర చెబుతుంది. బ్రిటన్, ఇంగ్లాండ్ పేర్లు కూడా వ్యవహారంలో ఉన్నాయి. ఈ దేశానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అనేక ఆక్రమణలు, సామ్రాజ్యాల విస్తరణ, పారిశ్రామిక విప్లవం, ప్రజాస్వామ్య పరిణామాల సమాహారం ఇది. బ్రిటన్‌లో రాచరిక వ్యవస్థ కొనసాగుతున్నా.. ప్రపంచానికి ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిచయం చేసిన ఘనత బ్రిటన్‌కు ఉంది. బ్రిటన్ పార్లమెంట్‌ను "మదర్ ఆఫ్ పార్లమెంట్స్" అని పిలుస్తారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి ప్రధానమంత్రిని ఎన్నుకొని పరిపాలన కొనసాగిస్తున్నారు. చరిత్రలోకి వెళ్లి చూస్తే 80 ఏళ్ల క్రితం భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాలను ఆక్రమించుకుని.. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పాలించిన ఘనత బ్రిటన్‌కు ఉంది.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అన్ని దేశాలకూ స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది. ఇప్పుడు ఓ చిన్న దేశంగా మిగిలిపోయిన యునైటెడ్ కింగ్‌డమ్‌కు కొత్త ముప్పు పొంచి ఉంది. ఒకప్పుడు రవి అస్తమించని సామ్రాన్ని నిర్మించిన బ్రిటన్ ప్రభ ఇప్పటికే సమక బారింది. 80 ఏళ్ల క్రితం భారత దేశాన్ని విభజించిన యునైటెడ్ కింగ్‌డమ్ ఇప్పుడు నాలుగు దేశాలుగా ముక్కలయ్యే పరిస్థితి ఏర్పడింది. యునైటెడ్ కింగ్‌డమ్ అంటే బ్రిటన్, స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ భాగాలు కలిసి ఉన్న సంయుక్త దేశం. కానీ ఇప్పుడు ఆ దేశాల ఐక్యతపైనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాజా స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ ఫస్ట్ మినిస్టర్లు కార్డిఫ్ వేదికగా సమావేశమై ఇంగ్లాండ్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఏర్పడటానికి అవసరమైన రెఫరెండం, భవిష్యత్ వ్యూహాలపై చర్చించారు. తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే హక్కు ప్రజలకు ఉందని స్పష్టం చేస్తూ ఓ చారిత్రక ఒప్పందంపై సంతకాలు చేశారు. అనంతరం యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి తాము విడిపోవడానికి రాజ్యాంగ ప్రక్రియను ప్రారంభించాలని ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్‌ను డిమాండు చేశారు. యునైటెడ్ కింగ్టమ్ నుంచి విడిపోయి పూర్తి స్వయం ప్రతిపత్తిగల దేశాలుగా ఉండాలని స్కాట్‌లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ దేశాలు బలంగా కోరుకుంటున్నాయి. స్వాతంత్ర్యాన్ని కోరుకునే ఫస్ట్ మినిస్టర్లు ఒకేసారి అధికారంలో ఉండటం ఇదే తొలిసారి అదే జరిగితే ఆ రాజ్యంలో ఇంగ్లాండ్ ఒకటే మిగులుతుంది. కార్డిఫ్‌లో జరిగిన సమావేశంలో స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్, ఎస్ఎన్‌పీ నేత జాన్ స్విన్నీ, వేల్స్ ఫస్ట్ మినిస్టర్, ప్లాయిడ్ కమ్రీ పార్టీ చీఫ్ రూన్ ఆప్ ఇయర్వర్త్, నార్తర్న్ ఐర్లాండ్ ఫస్ట్ మినిస్టర్, సిన్ ఫెయిన్ పార్టీ నేత మిషెల్ పాల్గొన్నారు. వీరు సంతకం చేసిన ఈ అగ్రిమెంటులోని అత్యంత కీలకమైన అంశం స్వయం నిర్ణయాధికారం. వెస్ట్ మినిస్టర్‌గా పిలిచే బ్రిటన్ పార్లమెంట్, ప్రభుత్వానికి కాలం చెల్లిపోయిందనడానికి ఇంతకు మించిన సంకేతం లేదని ఒప్పందంలో పేర్కొన్నారు.. రాజ్యాంగ మార్పునకు సిద్ధంగా ఉండాలని, తమ భవిష్యత్ యూరోప్ యూనియన్‌తో ముడిపడి ఉందని వీరు ఆండీ బర్న్‌హామ్ ప్రభుత్వానికి తెలియజేశారు. తమ సంస్కృతులను కాపాడుకునేలా సొంత నిర్ణయాలు తామే తీసుకోవాలని స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ ప్రజలు భావిస్తున్నారని నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా స్కాట్లాండ్‌లో స్వతంత్ర దేశంగా మారాలనే ఉద్యమం అత్యంత బలంగా ఉంది. ముఖ్యంగా స్కాటిష్ నేషనల్ పార్టీ ఈ డిమాండ్ చేస్తోంది. వాస్తవానికి 2014లో స్వాతంత్ర్యంపై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అప్పుడు 55% మంది ఐఖలోనే కొనసాగాలని, 45% మంది స్వాతంత్ర్యానికి అనుకూలంగా ఓటేశారు. దీంతో స్కాట్లాండ్ స్వాతంత్ర్య ప్రయత్నం అప్పట్లో విఫలమైంది. అయితే బ్రెగ్జిట్ తర్వాత పరిస్థితులు మారాయని ఎస్ఎన్‌పీ వాదిస్తోంది. స్కాట్లాండ్ ప్రజలు ఈయూలోనే ఉండాలని అనుకుంటున్నారని, ఈయూ నుంచి బ్రిటన్ బయటకు రావడం వారికి నచ్చలేదని, అలాగే తమ ప్రాంతంలోని చమురు సంపదపై నిర్ణయాధికారం తమకే ఉండాలనుకుంటున్నారని చెబుతున్నారు. స్కాటిష్ నేషనల్ పార్టీ మరోసారి స్వాతంత్ర్యంపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. ఇక ఉత్తర ఐర్లాండ్ విషయానికొస్తే.. అక్కడి ప్రజల్లో చాలామంది పక్కనే ఉన్న రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ దేశంతో కలిసిపోవాలని కోరుకుంటున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్ పాలన నుంచి వేరుపడి, గతంలో తమకున్న గుర్తింపును తిరిగి పొందాలని కోరుకుంటున్నారు. బ్రెగ్జిట్ కారణంగా వాణిజ్యపరంగా నష్టపోతున్నామని అనుకుంటున్నారు. ఇక తమ చట్టాలను తామే చేసుకోవాలని, తమకంటూ ప్రత్యేకమైన భాష, సంస్కృతిని కాపాడుకోవాలని వేల్స్ ప్రజలు ఆశిస్తున్నారని అంటున్నారు. అయితే ఈ మూడు ప్రాంతాల ఫస్ట్ మినిస్టర్ల డిమాండ్లను ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించలేదు. ఈ హెచ్చరికను ప్రధాని పక్కనబెట్టారని, రాజ్యాంగ చర్చల కంటే జీవన వ్యయాన్ని తగ్గించడానికి సంబంధించిన చర్యలకే ఆయన ప్రాధాన్యమిస్తున్నారని ఆండీ బర్న్‌హామ్ కార్యాలయం స్పష్టం చేసింది. విభజనకు బదులుగా ఉమ్మడి విలువలకు కట్టుబడి, సమస్య పరిష్కారానికి ప్రజలు కలిసి వచ్చినప్పుడే యూకే అత్యుత్తమంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం, విభజన వంటి రాజ్యాంగ అంశాల కంటే ప్రజల రోజువారీ ఆర్థిక సమస్యలకే ఆండీ బర్న్‌హామ్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుతం 3దేశాల మధ్య కుదిరిన ఒప్పందానికి తక్షణ చట్టపరమైన బలం లేదు. దీంతో స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్ వెంటనే బ్రిటన్ నుంచి విడిపోయే పరిస్థితి లేదు. అయితే రాజకీయంగా మాత్రం దీని ప్రభావం భారీగానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మూడు ప్రాంతాల లక్ష్యాలు, రాజకీయ వ్యూహాలు ఒకేలా లేకపోవడంతో తక్షణమే యునైటెడ్ కింగ్‌డమ్ విచ్ఛిన్నమవుతుందని చెప్పలేం. కానీ బ్రిటన్ రాజకీయాల్లో ఐక్యతపై ప్రశ్నలు మరోసారి ప్రధాన రాజకీయ అజెండాగా మారుతున్నాయి. ఇప్పటివరకు బ్రిటన్‌ను ఒకే దేశంగా నిలబెట్టిన రాజకీయ వ్యవస్థకు ఈ కూటమి పెద్ద సవాల్‌గా మారనుంది. మొత్తం మీద భవిష్యత్తులో "యునైటెడ్ కింగ్‌డమ్" కలిసి ఉంటుందా? లేక బ్రిటన్‌తో ఒక్కొక్క దేశం బ్రేకప్ చెప్తుందా అనే దానికి కాలమే సమాధానం చెప్పనుంది. కాగా ఇటీవల ఇటీవల రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తాను అవి సంయుక్త ఐర్లాండ్‌ను చూడాలని కోరుకుంటున్నట్లు ప్రకటించారు. అది ఎప్పటికైనా జరగాల్సిందే.. ఇప్పుడే జరిగితే మంచిదంటూ ఎప్పటి నుంచో ఉన్న వివాదాస్పద అంశాన్ని ప్రస్థావించారు. ట్రంప్ వ్యాఖ్యలు చేసిన 48 గంటల్లోనే అవగాహన ఒప్పందంపై మూడు దేశాలు సంతకాలు చేయడం గమనార్హం. 1922లో బ్రిటన్ నుంచి ఐర్లాండ్ స్వాతంత్ర్యం పొందింది. అయితే ఉత్తర ఐర్లాండ్ మాత్రం యూకేలో ఉండిపోయింది. మరొక భాగం రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ స్వతంత్ర దేశంగా మారింది. టిషర్లు ఒకప్పుడు ఈ భూగోళం మీద ఎక్కువ భాగాన్ని తన నియంత్రణలో ఉంచుకున్నారు. కానీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటన్ ప్రాధాన్యం తగ్గిపోవడం మొదలైంది. ప్రస్తుతం జీడీపీ పరంగా చూస్తే బ్రిటన్ ప్రపంచంలో ఐదో స్థానంలో ఉంది. నాలుగు దేశాలుగా విడిపోతే ఇంగ్లాండ్ ఐదు నుంచి ఏడో స్థానానికి పడిపోతుంది. యూకేకి ఉన్న వైశాల్యంలో ఇంగ్లాండ్ 46 శాతాన్ని కోల్పోవాల్సి వస్తుంది. నార్త్ సముద్రంలోని మెజార్టీ చమురు, సహజ వాయువు నిల్వలు, పవన్ విద్యుత్ కేంద్రాలు స్కాట్లాండ్ సరిహద్దులకే పరిమితం అవుతాయి. ఐక్యరాజ్య సమితిలోని యూకే వీటో అధికారం ఎవరికి దక్కాలనే చర్చ కూడా జరుగుతుంది.కాగా యునైటెడ్ కింగ్‌డమ్ విచిన్నమైతే మిలిగే అతి పెద్ద భూభాగం బ్రిటన్. విడిపోతే దాని రాజకీయ, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ఆ పరిస్థితుల్లో ఐర్లాండ్ ఏకీకరణ వంటి ప్రశ్నలు ఐఖ భవిష్యత్తును మరింత ప్రమాదంలో పడేయనున్నాయి.

## పెన్షన్ దాతృత్వం కాదు, ఉద్యోగి హక్కు



కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్ సమావేశాల్లో పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం వేతన సవరణ సంఘాల సిఫారసులను అమలు చేసేటప్పుడు, పెన్షనర్లను వారి రిటైర్మెంట్ తేదీ ఆధారంగా వేర్వేరుగా వర్గీకరించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. గతంలో పెన్షనర్లు అందర్నీ ఒకే వర్గంగా పరిగణించాలని, వివక్ష చూపకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇచ్చిన కొన్ని తీర్పుల చట్టబద్ధమైన అధికారాన్ని అధిగమించడానికి కేంద్రం ఈ చట్టాన్ని రూపొందించింది. పైగా ఈ చట్టాన్ని 1 జూన్ 1972 నుంచి వెనుకటి తేదీతో వర్తింపజేశారు. దీని ద్వారా గతంలో ఆర్టికల్ 309 కింద చేసిన సీసీఎస్ పెన్షన్ నియమాలు 1972, 2021, 2023 నిబంధనలకు చట్టబద్ధమైన రక్షణ లభిస్తుంది. ఈ చట్టం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల పెన్షనర్లలో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అందుకే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఎనిమిదో వేతన సంఘం నిబంధనలో పాత పెన్షనర్ల పెన్షన్ల సవరణ ప్రస్తావనను సరిగ్గా చేర్చలేదని, అందుకు వ్యాలిడేషన్ చట్టమే కారణమని పెన్షనర్లు భయపడుతున్నారు. ఒకే హోదాలో రిటైర్ అయినప్పటికీ ఒక నిర్దిష్ట తేదీ కంటే ముందు రిటైర్ అయిన వారికి భవిష్యత్తులో వచ్చే వేతన సవరణ (పీఆర్సీ), కరువు భత్యం (డీఆర్) ప్రయోజనాలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ నుంచి రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల వరకు పెన్షనర్ల సంఘాలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ చైర్‌పర్సన్‌గా ఉన్న కేంద్ర ఎనిమిదో వేతన సంఘం పరిధిపై, పెన్షనర్ల వేతన సవరణలపై పెన్షన్ రూల్స్ వ్యాలిడేషన్ యాక్ట్ -2025 ప్రభావం చూపనున్నది. గత 5వ, 6వ, 7వ వేతన సంఘాల నిబంధనల్లో పాత పెన్షనర్ల పెన్షన్ల సవరణ, పాత, కొత్త పెన్షనర్ల సామర్థ్యం మధ్య సమానత్వాన్ని కాపాడడం అనే వాఖ్యాలు స్పష్టంగా ఉండేవి. కానీ, 2025 నవంబర్ 3న కేంద్రం నోటిఫై చేసిన 8వ వేతన సంఘం నిబంధనలలో కేవలం 'పెన్షన్, ఇతర రిటైర్మెంట్ ప్రయోజనాల నిర్మాణాన్ని నియంత్రించే సూత్రాలను పరిశీలించడం' అని మాత్రమే పేర్కొన్నారు. వ్యాలిడేషన్ యాక్ట్-2025 ప్రకారం, ఒక పెన్షనర్ ఏ తేదీన రిటైర్ అయ్యారనే అంశాన్ని బట్టి వారిని వేర్వేరు వర్గాలుగా విభజించే హక్కు ప్రభుత్వానికి లభించింది.

దీనివల్ల, 8వ వేతన సంఘం సిఫార్సులను అమలు చేసేటప్పుడు 1 జనవరి 2026 కంటే ముందు రిటైర్ అయిన వారికి, ఆ తర్వాత రిటైర్ అయ్యే వారికి వేర్వేరు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లు లేదా సవరణ సూత్రాలను ప్రభుత్వం వర్తింపజేసే ప్రమాదం ఉన్నది. గతంలో ఇలాంటి విభజనను కోర్టులు కొట్టివేసే అవకాశం ఉండేది, కానీ కొత్త చట్టం వల్ల 8వ వేతన సంఘం సిఫారసుల్లో ప్రభుత్వం ఎలాంటి వ్యత్యాసాలు చూపించినా దానికి చట్టబద్ధమైన రక్షణ లభిస్తుంది.

పెన్షన్ అనేది ప్రభుత్వ దాతృత్వం కాదని, అది ఉద్యోగి హక్కు అని భావించే ఉద్యోగ సంఘాలు.. ఈ చట్టం వల్ల సీనియర్ సిటిజన్ల ఆర్థిక భద్రత, సమానత్వ హక్కు దెబ్బతింటుందని దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. రైల్వే ఉద్యోగుల పెన్షన్లు కేంద్ర ప్రభుత్వ 'సంచిత నిధి' నుంచి చెల్లిస్తారు. కనుక ఈ చట్టం వీరికి వర్తిస్తుంది. భవిష్యత్తులో వేతన సంఘాలు వచ్చేటప్పుడు, పాత పెన్షనర్లకు, కొత్త పెన్షనర్లకు వేర్వేరు నిబంధనలు లేదా పెన్షన్ సవరణ ఫార్ములాలు వర్తింపజేసే వీలుంటుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం నుంచి బీఎస్ఎన్ఎల్‌లోకి విలీనమై, సీసీఎస్ రూల్స్ కింద కేంద్ర సంచిత నిధి నుండి పెన్షన్ పొందుతున్న అబ్సార్డ్స్ ఉద్యోగులపై ఇది ప్రభావం చూపుతుంది. రక్షణ రంగానికి ఇప్పటికే వన్ ర్యాంక్-వన్ పెన్షన్ వంటి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. ఫైనాన్స్ యాక్ట్ 2025 ప్రస్తుత డిఫెన్స్ పెన్షన్ నిర్మాణాన్ని నేరుగా మార్చదు అని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ వ్యాలిడేషన్ యాక్ట్ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ సీసీఎస్ రూల్స్, 1972/2021 కిందకి వచ్చే పెన్షనర్లకు మాత్రమే ఉద్దేశించినది. సాధారణ సివిల్ పెన్షన్ నిబంధనల ఆధారంగా పెన్షన్ పొందే డిఫెన్స్ సివిలియన్లపై ఈ వర్గీకరణ నిబంధనల ప్రభావం ఉండే అవకాశం ఉన్నది.సోషల్ సైన్సెస్ చదవండి

రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత పెన్షన్ రూల్స్ కలిగి ఉంటాయి. కానీ, సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తాయి. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్రం తరహాలోనే రిటైర్మెంట్ తేదీ ఆధారంగా పెన్షన్ సవరణల్లో మార్పులు చేస్తే అప్పుడు రాష్ట్ర పెన్షనర్లపై ప్రభావం పడుతుంది.

'అందరు పెన్షనర్లు ఒకటే' అని కోర్టుల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వ చట్టం హరిస్తున్నది. ప్రభుత్వం రిటైర్మెంట్ తేదీ ఆధారంగా పెన్షనర్లను విభజించవచ్చు. 8వ వేతన సంఘం పరిధిలో పెన్షన్ సవరణలు చేసేటప్పుడు ఈ వ్యాలిడేషన్ పాలసీని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉన్నది. దీనిపై పెన్షనర్ల సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. పార్లమెంట్‌లో ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం.. ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ మొత్తానికి ఎలాంటి కోతా పడదు. డియర్‌నెస్ రిలీఫ్ అలవెన్సులు యథావిధిగా కొనసాగుతాయి. ఈ చట్టం సమానత్వ హక్కును దెబ్బతీస్తున్నదని, రాజ్యాంగ విరుద్ధమని పెన్షనర్లు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

దీర్ఘకాల ప్రజాసేవకు వాయిదా వేతనమే పెన్షన్ అని పలు తీర్పులలో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 1983లో పెన్షన్ ప్రభుత్వ ఇష్టానుసారం ఇచ్చే బహుమతి కాదు, ఉద్యోగి సంపాదించిన విలువైన హక్కు అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం రిటైర్మెంట్ తేదీ ఆధారంగా పెన్షనర్లను విభజించడం చెల్లదు. 1971లో పెన్షన్ అనేది ఆస్తి హక్కు. పెన్షన్‌కు ఆర్టికల్ 300ఏ కింద రాజ్యాంగ రక్షణ ఉన్నది. కాబట్టి పెన్షన్ వాయిదా వేతనం, చట్టబద్ధ, రాజ్యాంగ హక్కు, ప్రజా సేవకు గుర్తింపు, సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రతలో ముఖ్య భాగం అని కోర్టు చెప్పింది. ఈ నేపథ్యంలో 8వ పీఆర్సీ నిబంధనలు సవరించి, ప్రస్తుతం ఉన్న పెన్షనర్లందరి పెన్షన్ రివిజన్‌కు చేర్చాలని, బీఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు 01-01-2017 నుంచి పెన్షన్ రివిజన్ మంజూరు చేయాలని, బ్యాంక్, కోల్, ఇన్సూరెన్స్ తదితర ప్రభుత్వ రంగాల పెన్షనర్లకు పెన్షన్ అప్డేషన్ కల్పించాలని, స్వయం ప్రతిపత్తి సంస్థల పెన్షనర్లను కేంద్ర వేతన సవరణ, సీజీహెచ్ఎస్ పరిధిలోకి తీసుకురావాలని, ఇంకా పలు డిమాండ్లతో ఈ నెల 17, 18 తేదీల్లో దేశవ్యాప్తంగా ఆందోళనలు పెద్దఎత్తున జరిగాయి. నేడు కూడా పలు చోట్ల ధర్నాలు జరగనున్నాయి.న్యాయ సలహా పొందండి

దీర్ఘకాల ప్రజాసేవకు వాయిదా వేతనమే పెన్షన్ అని పలు తీర్పులలో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 1983లో పెన్షన్ ప్రభుత్వ ఇష్టానుసారం ఇచ్చే బహుమతి కాదు, ఉద్యోగి సంపాదించిన విలువైన హక్కు అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం రిటైర్మెంట్ తేదీ ఆధారంగా పెన్షనర్లను విభజించడం చెల్లదు. 1971లో పెన్షన్ అనేది ఆస్తి హక్కు. పెన్షన్‌కు ఆర్టికల్ 300ఏ కింద రాజ్యాంగ రక్షణ ఉన్నది. కాబట్టి పెన్షన్ వాయిదా వేతనం, చట్టబద్ధ, రాజ్యాంగ హక్కు, ప్రజా సేవకు గుర్తింపు, సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రతలో ముఖ్య భాగం అని కోర్టు చెప్పింది.

## మణిపూర్‌ను చక్కదిద్దలేరా!



గత మూడేళ్లుగా అనుచిత కారణాలవల్లే ఎప్పుడూ వార్తల్లో ఉంటున్న మణిపూర్ మళ్లీ ప్రతీకారేచ్ఛతో రగులుతోంది. 2023 మేలో మొదలైన జాతుల ఘర్షణలు ఎప్పుడూ పెద్దగా ఆగిందేమీ లేదుగానీ... మీడియాలో ప్రముఖంగా వచ్చేంత పెద్ద సంఘటనలు జరగలేదు. కానీ ఆ స్వల్పకాల నిశ్శబ్దం కాస్తా గత ఆదివారం బద్దలైంది. ఆ రోజు తమెంగ్లాంగ్ జిల్లాలోని టోలెన్ గ్రామంలో వేకువజామున ఒక మహిళతో సహా నలుగుర్నిదుండగులు కాల్చిచంపారు. అటుతర్వాత సాయంకాలం అదే జిల్లాలో లోంగ్పి అనే గ్రామంలో ఒక యువకుణ్ణి, మహిళను కాల్చిచంపారు.

మొదటి దాడి కుకీ ప్రాబల్య గ్రామంలో నాగాలే లక్ష్యంగా జరిగితే, రెండో దాడి నాగాలు మెజారిటీగావున్నచోట కుకీలపై జరిగింది. 1992--97 మధ్య కుకీ--నాగాల ఘర్షణల్లో బలైనవారి స్మారకార్థం ఆదివారం కుకీలు 'బ్లాక్ డే' పాటించిన రోజునే ఈ రెండు దాడులూ చోటుచేసుకోవడం గమనించదగింది. మణిపూర్ పలు జాతులకు నిలయం. ఇన్ని దశాబ్దాల పాలనలో భిన్న రాజకీయపక్షాల నాయకులు గద్దెనెక్కినా, ఏ ఒక్కరూ ఆ జాతులమధ్య సామరస్య వాతావరణాన్ని నెలకొల్పలేకపోయారు.

2023 నాటి ఘర్షణల సమయంలో అప్పటి బీజేపీ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రధాన తెగలైన మెయితీ--కుకీల మధ్య పరస్పర హననం సాగుతుంటే, దాన్ని భద్రతా బలగాలకూ, కుకీ మిలిటెంట్లకూ మధ్య సాగుతున్న ఘర్షణగా చిత్రించే యత్నం చేశారు. చివరకు భద్రతా బలగాలే బీరేన్ సింగ్ ప్రకటనను ఖండించాల్సి వచ్చింది. ఆ ఘర్షణల్లో దాదాపు 300 మంది మరణించగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ వారిలో చాలా మంది సహాయ శిబిరాల్లోనే బిక్కుబిక్కుమంటూ బతకాల్సి వస్తోంది.

కొందరు ఇప్పుడిప్పుడే గ్రామాలకు వెళ్తున్న తరుణంలో మళ్లీ హింస చెలరేగింది. మెయితీల ఆధిక్యతగల ఇంఫాల్ లోయలో 2023లో వారివైపు నుంచి హింస మొదలైనప్పుడు అదుపు చేయగలిగి ఉంటే సమీప కొండ ప్రాంతాల్లోని కుకీలు రెచ్చిపోయేవారు కాదు. అయితే మూడేళ్లనాటి హింసకూ, ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి సాగుతున్న హింసకూ మౌలికంగా వ్యత్యాసం ఉంది. అప్పట్లో వందలమంది గుంపులుగా ఊళ్లపైబడి దాడులు చేశారు. ఇళ్లకు నిప్పంటించటం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడటంవంటివి చోటు చేసుకున్నాయి.

కానీ ఇప్పుడు చడీచప్పుడూ లేకుండా వచ్చి దాడులు చేసి పోతున్నారు. అలాగే మొన్నటివరకూ ప్రధానంగా మెయితీ--కుకీ తెగలమధ్యే ఘర్షణలుండగా, మూడు దశాబ్దాల క్రితం నాటి ఉదంతాలను గుర్తు తెస్తూ ఇప్పుడు కుకీ--నాగా జాతులమధ్య వైరం సాగుతోంది. మెయితీలు తమను సైతం గిరిజనులుగా గుర్తించాలని డిమాండ్ చేయగా, దాన్ని కుకీలు వ్యతిరేకించారు. ఇప్పుడు కుకీలు, నాగాలూ క్రైస్తవులే అయినా వారిమధ్య భూమి విషయంలో కొట్లాటలు సాగుతున్నాయి. బీరేన్ సింగ్ ప్రభుత్వం పోయి, కొన్నాళ్లు రాష్ట్రపతి పాలన కొనసాగి మొన్న ఫిబ్రవరిలో ఖేమ్‌చంద్ సింగ్ ఆధ్వర్యంలో కొత్త సర్కారు ఏర్పడింది.

నిండా రెండునెలలు కూడా ప్రశాంతత లేకుండా నాగా--కుకీలమధ్య ఘర్షణలు మొదలయ్యాయి. ఒక మహిళపై అత్యాచారం కూడా చోటుచేసుకుంది. ఇవన్నీ సహాయ శిబిరాల్లో జరిగినవే. ఈ ఉదంతాలపై సమగ్ర నివేదిక కావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మరణాలపై లోగడే సర్వోన్నత న్యాయస్థానం త్రిసభ్య సంఘాన్ని నియమించగా, ఆ సంఘం 25 అసహజ మరణాలను ప్రస్తావించింది. వీటిపై జూన్ 11నుంచి వివరణ కోరుతున్నా, ఇంతవరకూ జవాబులేదని ఆ సంఘం చెప్పటంపై ధర్మాసనం దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. మృతుల వారసులకు అరకొర ఆర్థికసాయం అందించటంపైనా నిలదీసింది. మొత్తంగా 8 జిల్లాల్లోని శిబిరాల్లో 640 మంది మరణించగా, అందులో 34 మంది మరణాలు అసహజమైనవని తేలింది. కానీ 25 మృతదేహాలకు మాత్రమే పోస్టుమార్టం జరిపించారు. ఈ వరస చూస్తుంటే పాలకులు మారినా మారిందేమీ లేదని అర్థమవుతోంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాలు సమగ్రంగా చర్చించుకుని తగిన కార్యాచరణకు దిగనట్టయితే అక్కడ శాంతిభద్రతలు మరింత క్షీణించటం ఖాయం.

# కోస్గి వైపు కదలనున్న జనసంద్రం

- కోస్గిలో పాంచజన్య శంఖారావం సభను విజయవంతం చేయాలని దామోదర్ గౌడ్ పిలుపు
- పాంచజన్య సంకల్ప సభకు భారీగా తరలిరావాలి
- దేవరకద్ర తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి గండోళ్ల దామోదర్ గౌడ్ పిలుపు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 19 ఈ వార్త**

కోస్గి : కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణంలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి గోడోళ్ల దామోదర్ గౌడ్ పిలుపునిచ్చారు. సభకు దేవరకద్ర నియోజకవర్గంతో పాటు ఉమ్మడి పాలమూరు ప్రాంతంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కోస్గి జూనియర్ కళాశాల మైదానంలో జరిగే సభలో పార్టీ ప్రతిపాదిస్తున్న 'పాంచజన్య




సంకల్పం' లక్ష్యాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకురానున్నట్లు ఇప్పటికే పార్టీ నాయకులు తెలిపారు.

**దామోదర్ గౌడ్ మాట్లాడుతూ...**

ప్రజా సమస్యలపై చర్చించే ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. "మన హక్కుల కోసం. మన భవిష్యత్తు కోసం కోస్గికి తరలిరావాలి" అనే పిలుపుతో పార్టీ శ్రేణులను సమీకరిస్తున్నట్లు



తెలిపారు.ఇదిలా ఉండగా, కోస్గిలో జరగనున్న పాంచజన్య సంకల్ప సభను తెలంగాణ రక్షణ సేన కొడంగల్ నియోజకవర్గంలో తన రాజకీయ కార్యక్రమాలను విస్తరించే కార్యక్రమంగా ప్రకటించింది. పార్టీ నాయకత్వం ఉచిత విద్య, ఉచిత వైద్యం, యువతకు ఉపాధి, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం తదితర అంశాలను సభలో ప్రస్తావించనున్నట్లు ప్రకటించింది. సభ నేపథ్యంలో దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ





మండలాలు, గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను సమీకరించేందుకు దామోదర్ గౌడ్ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కోస్గి సభకు ఎంతమంది తరలివస్తారు? సభలో పార్టీ ఎలాంటి రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తుంది? అనే అంశాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.కోస్గిలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిస్తున్న తెలంగాణ రక్షణ సేన దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి గోడోళ్ల దామోదర్ గౌడ్...

# చిలుకానగర్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- పోలీస్ అవుట్ పోస్టును వినియోగంలోకి తేవాలి: ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

**చిలుకానగర్, సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):**

చిలుకానగర్ ప్రధాన రహదారిపై పెరుగుతున్న రాకపోకల కారణంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతో పాటు, ఇప్పటికే ఉన్న పోలీస్ అవుట్ పోస్టును వినియోగంలోకి తీసుకురావాలని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ కోరారు.మల్కాజిగిరి కమిషనరేట్ సీపీ సుమతి ఆదేశాల మేరకు చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బొడ్రాయి వద్ద అమర్--స్వాతి దంపతులు ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'సహచరి' కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు, లా అండ్ ఆర్డర్ సీఐ రామలింగారెడ్డి, మహిళా ఇన్‌స్పెక్టర్ సమత హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి జీవనోపాధి పొందుతున్న వారు అధికంగా ఉన్నారని తెలిపారు. ఉపాధి కోసం పలువురు మహిళలు



వివిధ కంపెనీల్లో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల రక్షణ కోసం పోలీస్ అవుట్ పోస్టును వినియోగంలోకి తీసుకువచ్చి నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.
అలాగే చిలుకానగర్ ప్రధాన రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చిలుకానగర్‌లోని వైన్స్, లిక్కర్ మార్ట్, బార్ల వద్ద అవుట్ పోస్టు ద్వారా పోలీసులు



నిరంతరం నిఘా ఉండేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘం ఉప్పల్ విభాగం అధ్యక్షురాలు అమరేశ్వరి, డివిజన్ కోఆర్డినేటర్ జలీల్ పాషా, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి మహేందర్ ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు దండగుల శంకర్, చిలుకానగర్ విభాగం సహచరులు శోభ, అరుణ, జనాభి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహా గణనాథుని దర్శించుకున్న బీసీ జేఏసీ నాయకులు.

- హుజురాబాద్ వివేకానంద కాలనీ 21వ వార్డు గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.
- బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న,

**మన మీ వార్త హుజురాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19..**

హుజురాబాద్ పట్టణంలోని 21వ వార్డు వివేకానంద కాలనీలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినగణనాయకుని హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు దర్శించు కొన్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న, మాట్లాడుతూ, గణేష్ యూత్ అసోసియేషన్ గణనాయకుని దర్శనానికి తమను ఆహ్వానించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, గణేష్ యూత్అసోసియేషన్ సభ్యులనుహృదయపూర్వకముగా అభినందించినారు. వినాయకుని అనుగ్రహంతో



వివేకానంద కాలనీ వాసుల తో పాటు హుజురాబాద్ పట్టణ ప్రజలందరూఎలాంటి విఘ్నాలు లేకుండా అన్నింట విజయంతో ముందుకు సాగి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా కలకాలం జీవించాలని ఆవినాయకుని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నామని తెలియ జేసినారు. అదేవిధంగా ప్రజలందరూ భక్తి భావంతో అందరి ఆనందమే తమ ఆనందంగా భావించి అందరి కొరకు మనం మన కొరకు అందరు అనే విధంగామెదిలి ఆ వినాయకుని కృపా కటాక్ష మునకు పాత్రులు కావాలని ఆకాంక్షించినారు. ఇదే స్ఫూర్తితో గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలను ఇంతకన్నా ఘనంగా నిర్వహించి ఆ వినాయకుని ఆశీస్సులతో అందరి మెప్పు పొందాలని అసోసియేషన్ సభ్యులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు మాము నూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, తిరునహరి రమేష్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.

# రూ.45 వేలకు గణేష్ లడ్డూను కైవసం చేసుకున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**రామంతాపూర్, సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):**

రామంతపూర్ శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా



కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది.ఈ వేలం పాటలో రామంతపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్ ముదిరాజ్ తనయుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రూ.45 వేల ధరకు గణేష్ లడ్డూను కైవసం చేసుకున్నారు. లడ్డూను దక్కించుకున్న అనంతరం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించి, లడ్డూను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మల్కారం లో ఘనంగా నిర్వహించిన గణనాధుని అన్నదాన కార్యక్రమం...

**జవహర్ నగర్, సెప్టెంబర్ 19:(వార్త ప్రతినిధి)**

మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని మల్కారం లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పీ.వీ.ఎం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు కు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు




చేశారు. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎం.డి ఫారుక్, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు విచ్చేసి మహా గణనాథుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పీ.వీ.ఎం రమేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది గణనాథుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పీ.వీ.ఎం శ్రీనివాస్, పీ.వీ.ఎం జగన్నాథ్, ప్రవీణ్ గౌడ్, ఎం.డి అబ్బు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు....

# కాప్రా సర్కిల్‌లో పలు గణనాథులను దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ , సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాప్రా సర్కిల్ పరిధిలోని ఒంపుగూడ, కాప్రా డివిజన్‌లలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోపాల్ రెడ్డి




నగర్, చలసాని హిల్స్, సాయిబాబా నగర్, సాయిబాబా నగర్ బి-కాలనీ, చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించిన పరమేశ్వర్ రెడ్డి, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు పరమేశ్వర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, ధన్‌పాల్ రెడ్డి, పావని రెడ్డి, నాయకులు రాజేందర్, కొత్త అంజిరెడ్డి, సీతారాం రెడ్డి, అజీజ్, టిల్లు యాదవ్, శ్రీహరి, ప్రకాష్ రెడ్డి, విఠల్ నాయక్, దండెంల మురళి, నాగ శేషు, నాగరాజు, పూర్ణ యాదవ్, రాజన్, తోటకూర శ్రీకాంత్, మల్లారెడ్డి, బాబు, రాకేష్ యాదవ్, ప్రశాంత్, రాజు, బూపాల్ రెడ్డి, ముర్తజా, జగదీష్, హీరాలాల్ నాయక్, జ్యోతి, స్వర్ణలత, లక్ష్మితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీరప్పగడ్డలో వినాయక మండపాలను సందర్శించిన ఇర్షాద్ ఖాన్ ( ఉప్పల్ ఖాన్)

- భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు



**బీరప్పగడ్డ, సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) శనివారం బీరప్పగడ్డ డివిజన్‌లోని బీరప్పగడ్డ ప్రాంతంలో పలు వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మండపాల నిర్వాహకులు, కాలనీ పెద్దలు, యువత, మహిళలు, భక్తులతో ఆత్మీయంగా కలుసుకుని వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, వాలంటీర్లను ఇర్షాద్ ఖాన్ అభినందించారు.ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామాజిక సామరస్యాన్ని మరింత బలోపేతం చేయడంలో పండుగలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, శ్రీ విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఇర్షాద్ ఖాన్ ఆకాంక్షించారు.

# ఇ ఎల్.వి ఫౌండేషన్ భాస్కర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో మెగా జాబ్ మేళా

**చౌటుప్పల్ :** ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఇరుగదిండ్ల భాస్కర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మున్సిపల్ పరిది లక్కారంలోని వివిఆర్ గార్డెన్ లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డా:ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేళాకు 75కు పైగా కంపెనీలు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 3000 మంది అభ్యర్థులు హాజరవ్వగా .. 500 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. వివిధ ప్రైవేట్ సంస్థలు,కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేశారు.





## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో పలు గణనాథులను దర్శించుకున్న ఆకారపు అరుణ్ పటేల్

వెంకట్ రెడ్డి నగర్, సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ శనివారం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లోని పలు వినాయక మండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వెంకట్ రెడ్డి నగర్ శంకరయ్య గల్లి, రామ్ రెడ్డి నగర్ సీట్ నంబర్--1, బాలకృష్ణ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, బాలకృష్ణ నగర్ ఫేజ్--2,






వాసవి నగర్, భరత్ నగర్, రామంతపూర్, మధుర నగర్ ప్రాంతాల్లోని వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే ముగ్గుల పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్‌లో పాల్గొన్న వారిని అభినందించి, పోటీల్లో మొదటి బహుమతి సాధించిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందించి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతా భావంతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

చిల్కానగర్, సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉమ్మడి చిల్కానగర్ డివిజన్‌లోని చిలుకానగర్, బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ





స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వాహకులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి మండపం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కాలనీలు, బస్తీలలో సోదరభావం, ఐక్యతను పెంపొందించడంలో వినాయక మండపాలు ఎంతగానో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.అనంతరం మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాసాయిపేట మండల కేంద్రానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు

**– జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్**



సెప్టెంబర్ 19 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులు సబ్ సెంటర్లను పెంచుతున్నామని జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్ తెలిపారు.శనివారం వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రి పని తీరును పరిశీలించి విలేకరులతో మాట్లాడారు కొత్తగా ఏర్పడ్డ మాసాయిపేట మండల కేంద్రానికి ప్రభుత్వం నూతన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిందని స్థల సేకరణ జరిపి చూపిస్తే ఆసుపత్రి నిర్మాణం పనులు ప్రారంభమవుతాయన్నారు అలాగే మనోహరాబాద్ మండలం కళాకల్ గ్రామానికి ఓ సబ్ సెంటర్ మంజూరైనట్టు తెలిపారు.వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో కొత్త ఇబ్బందికరమైన వాతావరణం ఉందని వర్షం కురిస్తే నీటి నిలువలు ఉంటున్నాయని సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ ముందుండాలని అప్పుడే అనారోగ్యాలు మనదరిచేరవ న్నారు.కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ అనిల్ స్థానిక వైద్యురాలు శిరీష సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజం కోసం యువత పనిచేయాలి

**– 50 ఏళ్లుగా జ్యోతి క్లబ్ గణేష్ నవరాత్రులు జరపడం అభినందనీయం**

**– తాసిల్దార్ విజయలక్ష్మి ఎస్సై కరుణాకర్ రెడ్డి**

సెప్టెంబర్ 19 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

1976లో సంఘంగా ఏర్పడి 50 ఏళ్లుగా గణేష్ ఉత్సవాలను వెల్దుర్తి జ్యోతి యువజన సంఘం నిర్వహించడంఅభినందనీయమని మండల తాసిల్దార్ విజయలక్ష్మి వెల్దుర్తి ఎస్ఐ కరుణాకర్ రెడ్డి స్థానిక ఆదర్శ్ లుఅన్నారు.శనివారం వెల్దుర్తి లోని జ్యోతి క్లబ్ గణేష్ ఉత్సవాలు 50 వసంతాలు పూర్తి చేసుకోవడంతో సంఘం లోని సీనియర్ సభ్యులను అధికారులు నాయకులు శాలువాలతో సత్కరించారు.



సంఘం సభ్యులు మాట్లాడుతూ.. తామంతా యువకులను చిన్నపాటి పూరి గుడిసె వేసుకొని సంఘంను ప్రారంభించామని తెలిపారు ఈ సంఘంలోని సభ్యులంతా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. ప్రస్తుత యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా సంఘాల ఏర్పాటు చేసుకొని సమాజానికి మేలు చేసే



కార్యక్రమాలు చేయాలని సంఘం సభ్యుడు వెల్దుర్తి మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ అశోక్ గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ సంఘం అధ్యక్షులు కృష్ణ గౌడు తెలిపారు.కార్యక్రమంలో సంఘం సభ్యులు దుర్గ గౌడ్ కిష్టయ్య ధనరాజ్ శంకరయ్య వెంకటయ్య రామ గౌడ్లు పాల్గొన్నారు.

# పోషక ప్రదర్శనను ప్రారంభించిన వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్

సెప్టెంబర్ 19 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, పోషకాహారం పట్ల అవగాహన కలిగి ఉండాలని వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ శనివారం వెల్దుర్తి పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ లో నో బ్యాగ్ డే సందర్భంగా నిర్వహించిన పోషక ప్రదర్శనను సర్పంచ్ ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూతెలిపారు. విద్యార్థులుస్వయంగా పోషకాల తయారీ నేర్చుకునే నైపుణ్యం పంచుకునే మనస్తత్వం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకాహార ప్రదర్శనలో విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, నరసింహారెడ్డి, చార్లెస్, అర్చన, నవనీత, అమూల్య, శైలజ, సునీత, జయసుధ,వాణిశ్రీ, విజయ్ మోహన్, రేణుక దేవి, ప్రశాంతి, రాధిక, ఖదీర్, రాము, వెంకట్ రెడ్డి లతో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సృజన గారు, రీనా రాయ్, దివ్య, వరలక్ష్మి లు పాల్గొన్నారు.



## భూభారతి రీ-సర్వేపై గ్రామస్థులకు అవగాహన కల్పించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

నల్లబెల్లి మండలం అర్షనపల్లి గ్రామంలో భూభారతి రీ-సర్వేపై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి రీ-సర్వే ప్రక్రియ, భూ వివరాల నమోదు, సర్వే సమయంలో భూ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రీ-





సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రీ-సర్వే ప్రక్రియలో గ్రామస్థులు సహకరించాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు.

భూ వివరాల్లో ఏవైనా తేడాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ సభలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏడి సర్వే మరియు రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ ,ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బొల్లోనిపల్లిమండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థుల లెక్కల సామర్థ్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను, శనిగారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్..



వారి లెక్కల సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు గణితంలోని వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి, వారు సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠ్యాంశాలపై అవగాహనను పరిశీలించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ ఆకస్మిక తనిఖీలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.


printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## కిట్స్ కాలేజ్ సర్కిల్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**– జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న**



**మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

హన్మకొండలోని కరీంనగర్ ప్రధాన రహదారి కిట్స్ కళాశాల జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టీ. వెంకన్న అధికారులను ఆదేశించారు.
శనివారం కమిషనర్ జంక్షన్ అభివృద్ధి చేయనున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డు విస్తరణ పనులతో పాటు ఫుట్‌పాత్‌లు, ఐలాండ్‌ల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు అభివృద్ధి, జంక్షన్ సుందరీకరణ తదితర పనులను సమగ్రంగా చేపట్టాలని సూచించారు. టెండర్ ప్రక్రియ పూర్తైనందున ఎలాంటి జాప్యం లేకుండా పనులను ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. జంక్షన్ అభివృద్ధితో వాహనదారులు, పాదచారులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రాంతానికి మరింత ఆకర్షణీయమైన రూపాన్ని తీసుకురావాలని సూచించారు. ఈ పరిశీలనలో కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్‌లో పలు గణనాథులను దర్శించుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం డివిజన్‌లోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వరూప్ నగర్ శ్రీకర అపార్ట్మెంట్, సౌత్ స్వరూప్ నగర్‌లోని బార్ల కృష్ణ, న్యూ భరత్ నగర్, బీరప్పగడ్డ, భరత్ నగర్ శక్తి గణపతి యూత్ అసోసియేషన్, రాఘవేంద్ర నగర్ కాలనీ, సత్యనగర్ హనుమాన్ టెంపుల్, సాయిరాం నగర్ కాలనీ, విజయపురి కాలనీలలోని గణేష్ మండపాలను ఆమె సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం మండపాల నిర్వాహకులు రజిత పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇక జనన,మరణ నమోదు కొత్త నిబంధనలు

**మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




- అక్టోబర్ 1 నుంచి జనన, మరణ రికార్డు నమోదుకు కొత్త నిబంధనలు
- జనన, మరణ రికార్డులను కచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలని యోచన
- సకాలంలో నమోదు లక్ష్యంగా కొత్త నిబంధనలు
- 2ఏళ్లకుపైగా ఆలస్యమైతే మేజిస్ట్రేట్ ఆదేశం తప్పనిసరి
- ఆలస్య నమోదుకు ధృవీకరణ, రుసుము తప్పనిసరి
- అక్టోబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి కొత్త నిబంధనలు.

## తెలంగాణకు కేంద్రం శుభవార్త.. 2 లక్షల ఇళ్లకు ఆమోదం




**మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

తెలంగాణకు కేంద్రం శుభవార్త.. 2 లక్షల ఇళ్లకు ఆమోదం
తెలంగాణకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) కింద కేంద్ర ప్రభుత్వం 2 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంజూరు పత్రం అందజేశారు. తొమ్మిదేళ్ల తర్వాత విడుదలైన ఈ కోటా ద్వారా ఒక్కో ఇంటికి రూ. 72 వేల ఆర్థిక సాయం అందనుంది. తొమ్మిదేళ్ల తర్వాత రూరల్ కోటా కింద ఈ ఇళ్లు మంజూరు కావడం విశేషం.

# వినాయక నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి చేయాలి: బల్దియా కమిషనర్ టీ. వెంకన్న

**– నిమజ్జన కేంద్రాల్లో క్షేత్రస్థాయి పరిశీలన**

**– అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం**

**మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





జి డబ్ల్యూ ఎం సి, సెప్టెంబర్ 19, 2026: వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆదివారం లోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టీ. వెంకన్న అధికారులను ఆదేశించారు. శనివారం నగర పరిధిలోని మడికొండ చెరువు, బంధం చెరువు, సిద్ధేశ్వర గుండం, ఉర్సుగుట్ట చెరువు, బేస్తం చెరువు, అగర్తల చెరువు, కట్టమల్లన్న చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు, ముచ్చర్ల చెరువు, హసన్‌పర్తి, భీమారం చెరువు తదితర నిమజ్జన ప్రాంతాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన మౌలిక వసతులు, పారిశుద్ధ్య చర్యలు, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఐదవ రోజు నుంచే వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ముందస్తు చర్యలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. చెరువుల్లో మిగిలి ఉన్న గుర్రపు డెక్కను తొలగించడంతో పాటు పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన సిబ్బందిని ముందుగానే కేటాయించి, విధుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని పేర్కొన్నారు. విగ్రహాల నిమజ్జనానికి వినియోగించే క్రేన్లకు అవసరమైన ఇంధనాన్ని ముందస్తుగా సమకూర్చుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఇంజనీరింగ్, ఆర్అండ్‌బీ, డీఆర్ఎఫ్, మైనింగ్, మత్స్య తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు. చెరువుల వద్ద తెప్పలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేలా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. నిమజ్జన కేంద్రాల్లో ప్రజల రద్దీ, వాహనాల రాకపోకలు, భద్రతా పరిస్థితులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వెలుతురు తదితర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని కమిషనర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఆరోగ్యాధికారి డా. రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సంజయ్‌కుమార్, మహేందర్, సంతోష్‌బాబు, మాధవీలత, డీఈ రాజ్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ గోల్కొండ శ్రీను, ఏఈ హరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో ఉల్లి సాగుకు ప్రోత్సాహకాలు

**మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

సమగ్ర ఉద్యాన మిషన్ పథకం కింద యాసంగిలో ఆరుతడి పంటగా ఉల్లి సాగు ఎకరానికి రూ. 8,000 రాయితీ -- ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ నీటితో అధిక ఆదాయానికి అవకాశం గ్రామ గ్రామాన ప్రచారం -- మిషన్ వైవిధ్యం ద్వారా పంట మార్పిడికి ప్రోత్సాహం మహబూబాబాద్ జిల్లాలో ఎల్‌నినో పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటల వైపు పంట మార్పిడి చేయాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. సమగ్ర ఉద్యాన మిషన్ పథకం కింద యాసంగిలో ఉల్లి సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎకరానికి రూ. 8,000 రాయితీ అందిస్తోందని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న ఒక ప్రకటనలో తెలిపారు.
"మిషన్ వైవిధ్యం -- పంట మార్పిడి -- మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు" అనే లక్ష్యంతో గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ, రైతులకు ఉల్లి సాగుపై అవగాహన కల్పిస్తున్నారు.
రోజువారీ అవసరాలకు మన పంటలు మనమే పండించుకోవడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ఉల్లి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు. ప్రస్తుతం ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ఉల్లి దిగుమతి చేసుకోవాల్సి వస్తుండటంతో మార్కెట్లో ఉల్లి ధరలు కిలోకు సుమారు రూ. 70 నుంచి రూ. 80 వరకు ఉన్న పరిస్థితి కనిపిస్తోంది.
మహబూబాబాద్ జిల్లాలో ఉల్లి సాగుకు అనుకూలమైన నేలలు, వాతావరణ పరిస్థితులు ఉన్నందున రైతులు యాసంగిలో మేలైన ఉల్లి రకాలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు. కొద్దిపాటి నీటి వసతి ఉన్న రైతులు కూడా ఉల్లి సాగు చేపట్టి, సరైన దిగుబడి మరియు మార్కెట్ ధర లభించిన సందర్భంలో ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది.
జిల్లాలోని కురవి, సీరోలు, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు, నెల్లికుదురు, మహబూబాబాద్, గూడూరు, కేసముద్రం తదితర మండలాల్లో ఇప్పటికే కొంతమేర ఉల్లి సాగు చేస్తున్నారు. మరింత విస్తీర్ణంలో ఉల్లి సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించేందుకు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.






రైతులకు రాయితీ ఇలా ఉల్లి పంటను సాగు చేసిన రైతులకు, ప్రభుత్వ నిబంధనలు మరియు అర్హతలకు అనుగుణంగా ఎకరానికి రూ. 8,000 చొప్పున రాయితీ అందించబడుతుంది.
రైతు యొక్క ఆధార్‌తో అనుసంధానమైన రన్నింగ్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాకు ఆధార్ ఆధారిత డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ఐడీ) ద్వారా రాయితీ జమ చేయబడుతుంది. కాబట్టి కొద్దిపాటి నీటి వసతి ఉన్న రైతులు యాసంగిలో ఉల్లి సాగును చేపట్టి, మార్కెట్ డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

**రైతులకు సందేశం**

"నీటి తక్కువతో పండే పంటలు సాగు చేద్దాం -- పంట మార్పిడి చేద్దాం -- మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేద్దాం."
"రోజువారీ అవసరాలకు మన పంటలు మనమే పండిద్దాం -- దిగుమతులు తగ్గిద్దాం."
మిషన్ వైవిధ్యం -- రైతు ఆర్థిక అభివృద్ధికి మార్గం.

# చలసాని హిల్స్‌లో పరమేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన

**– రూ.36 లక్షలతో భూగర్భ డ్రైనేజీ, నీటి సరఫరా పనులకు నిధుల మంజూరు**

**ఉప్పల్, సెప్టెంబర్ 19 ( మన మీ వార్త):**





కాప్రా డివిజన్ పరిధిలోని చలసాని హిల్స్‌లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, నీటి సరఫరా పనుల కోసం రూ. 36 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను కాలనీ వాసులకు అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమన్నారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పావని రెడ్డి, మల్లారెడ్డి, సీతారామ్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దండ్ల మురళి, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, డైరెక్టర్ పూర్ణ యాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ అజీజ్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు శ్రీహరి, వంపుగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుప్ రాజు (టిల్లు యాదవ్), కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కౌకుంట్ల ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి, రాకేష్ యాదవ్, మల్లారెడ్డి, రిజ్వాన్ ఖాన్, శ్రీకాంత్ గౌడ్, తోటకూర శ్రీకాంత్, డి. సతీష్ యాదవ్, సి. సత్యనారాయణ, జగదీష్ గౌడ్, గుణశేఖర్, అల్లం సతీష్ యాదవ్, కే. రాజు, నాగరాజు యాదవ్, రాజాశీలన్, శివకుమార్, సిద్ధిఖ్, మహిళా నాయకులు జ్యోతి, లక్ష్మీ, స్వర్ణలత, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ కుమార్, పవన్ కళ్యాణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల ప్రతినిధి మీ వార్త**

పరకాల మున్సిపాలిటీలోని విలీన గ్రామం సీతారాంపురం గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన ఇండ్ల ఐలయ్య, రాగుల నీలమ్మ, గునిగంటి సుగుణ, దుంపేటి సారయ్య కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమావేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ లో కమల గణనాథుడికి 108 ప్రసాదాలతో నైవేద్యం

మన మీ వార్త సెప్టెంబర్19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్: నగరంలోని సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది రజతోత్సవ వేడుకలుగా ప్రత్యేకతను సంతరించుకున్నాయి. సంస్థ అధినేత గంట రవికుమార్ సారథ్యంలో 2001లో ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు ఈ ఏడాదితో విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి.
ఈ సందర్భంగా సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో కొలువుదీరిన కమల గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తున్నారు. 25 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.
నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు





కమల గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ ప్రత్యేక నైవేద్య కార్యక్రమంలో భక్తులు, విద్యార్థులు, సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ సిబ్బంది, నగర ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.
ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ, 2001లో ప్రారంభమైన గణనాథుడి ఉత్సవాలు నేడు 25వ సంవత్సరానికి చేరుకోవడం భగవంతుడి ఆశీస్సులతో పాటు విద్యార్థులు, భక్తులు, నగర ప్రజల సహకారంతోనే సాధ్యమైందన్నారు. ప్రతి ఏడాది వినూత్న రీతిలో గణనాథుడిని ప్రతిష్టించి పూజలు నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.
ఈ రజతోత్సవ వేడుకల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ అధినేత గంట రవికుమార్ తెలిపారు.

# విద్యా వైద్యం సేద్యం ఇది ప్రజల ఆకాంక్ష

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నాణ్యమైన విద్య అందించేంతవరకు ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని అందరూ కలిసి ప్రభుత్వాన్ని నిలదీయాలని అప్పుడు మాత్రమే వారు వైఖరి మార్చుకొని,నాణ్యమైన విద్య అందించేందుకు ముందుకు వస్తారని తెలంగాణ విద్యా కమిషన్ మాజీ చైర్మన్ , మాజీ సినియర్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా బస్ యాత్రలో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో లో మేధావులు,,విద్యావేత్తలు,విద్యార్థి సంఘాలు,ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ... రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో స్కూళ్లకు ఇవ్వడానికి రూ.6 వేల కోట్లు లేవా అని ప్రశ్నించారు.మూడు లక్షల రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం రూ.6 వేల కోట్లు ఇస్తే 2 వేల స్కూళ్లు బాగుపడుతాయని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయాంలో లెక్కకు మించి భూ కబ్జాలు జరిగాయని,?విద్యను విస్మరిస్తూ ఎన్నికల కొరకు కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించి లబ్ది పొందారని, డబల్ బెడ్ రూములు,ప్రాజెక్టులు ఈ కోవకే చెందుతాయని,ఆయన పెర్కొన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీలు ఎందుకు నింపడం లేదని నిలదీశారు. ప్రైమరీ స్కూల్స్ లో ఒకే టీచర్ అనేక తరగతులకు బోధిస్తుండడం తో నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. దీంతో ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపి స్తున్నారన్నారు. రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి చంపాలాల్ మాట్లాడుతూ... దేశంలో 11.5 లక్షల స్కూళ్లు ఉంటే.. పీఎం శ్రీ స్కీం కింద 6,500 స్కూళ్లను మాత్రమే అభివృద్ధి చేస్తున్నారని ఈ లెక్కన మొత్తం స్కూళ్లు అభివృద్ధి చేయాలంటే 350 ఏండ్లు పడుతుందన్నారు. అధికారంలో ఉన్నవారు సొంత ప్రయోజనాలు,భూకబ్జాలు వీటిపైనే కేంద్రీకరిస్తున్నారని విద్య వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.




నిజామాబాద్ సిటీ డెవలప్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. రామ్ మోహన్ రావు,పెన్షనర్స్ యూనియన్ నాయకులు ఎల్ శ్రీధర్ ల అధ్యక్షత జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీపీఎఫ్ సభ్యులు ప్రొఫెసర్ పద్మజాషా,డాక్టర్ పాలకుర్తి జగదీశ్వర్,ఎన్. రుబీనా,సృజన యాదవ్,డాక్టర్ సూరి,వాసు,ప్రసాద్ రావు,హుస్సేన్,వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. నగరంలోని ఐటీ టవర్స్?లో శనివారం ఎన్?ఎన్? ఏఐ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్?ఎన్? హ్యాకథాన్?--2026 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకం..**

హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువత, టెక్నాలజీ నిపుణులతో సీపీ ముచ్చటిస్తూ వారు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులు మరియు సమస్యల పరిష్కార విధానాలను పరిశీలించారు. ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కీలకంగా మారుతోందని సీపీ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వివిధ సామాజిక సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అభివృద్ధి చేసే అవకాశం ఉందని సీపీ అన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సాంకేతిక నైపుణ్యాలను సరైన దిశలో వినియోగిస్తే సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

**యువతకు ఉపయోగపడే కార్యక్రమాలివి..**

'కోడ్ ఫర్ ఛేంజ్' వంటి కార్యక్రమాలు యువతను సాంకేతిక రంగంలో మరింత ప్రోత్సహించడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు వేదికగా నిలుస్తాయని సీపీ తెలిపారు. పోలీసింగ్ వ్యవస్థలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజా భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, డేటా విశ్లేషణ, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించే దిశగా సాంకేతికతకు ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. యువత కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడమే కాకుండా, దానిని ప్రజా ప్రయోజనం, సమాజ శ్రేయస్సు మరియు దేశ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

**రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

యువత రోడ్డు భద్రత నియమావళిని తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. 2025లో రోడ్డు ప్రమాదాల వల్ల జిల్లా వ్యాప్తంగా 327 మంది




మరణించారని అదే కోవిడ్ సమయంలో 200 మంది చనిపోయారని గుర్తు చేశారు. యువత అనుక్షణం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్ నియంత్రణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా హ్యాకథాన్‌లో పాల్గొన్న యువత, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎన్ సొల్యూషన్స్ సీఈవో నజీబ్, మేనేజర్ షేక్ సబ్బార్, కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రజనీకాంత్, సుభాష్ గార్డెన్ శ్రీనివాస్, ఎన్ఎన్ ఏఐ సొల్యూషన్స్ ప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగించే భగవంతుడు గణనాథుడు : : బల్దియా ప్రత్యేక అధికారి/ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

మహా అన్నదానాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్...

మన మీ వార్త సెప్టెంబర్19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జి డబ్ల్యూ ఎం సి19 సెప్టెంబర్ 2026: విఘ్నాలు తొలగించే దేవుడు గణనాథుడని బల్దియా ప్రత్యేక అధికారి/హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. శనివారం నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద కలెక్టర్,కమిషనర్ టి.వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సంయుక్తంగా ప్రారంభించారు.





ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే విఘ్నదిపతి గణనాథుడని, వినాయకుణ్ణి పూజించడం వల్ల అనుకున్న కోర్కెలు నెరవేరుతాయని నమ్మకం అని నక్కల గుట్ట సర్కిల్ కార్యాలయం లో ప్రతి సం. వినాయకుణ్ణి ప్రతిష్ఠించి మహా అన్న దాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భం గా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి ఏ ఈ హరి కుమార్ కార్యాలయ సిబ్బంది కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గిర్మాజిపేట గణనాథుని సన్నిధిలో మహా అన్నదాన సేవ



మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఈరోజు గిర్మాజిపేటలో శ్రీ గణేష్ అసోసియేషన్ కోరుపోజు ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి వరంగల్ నగర మొదటి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం మహాదానం అనే గొప్ప భావనతో భక్తులు, ప్రజలకు ఆహారం అందిస్తూ నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో నరేందర్ గారు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిలోనూ... సేవలోనూ... ప్రజలతోనే మా ప్రయాణం! ప్రజల కోసం... ప్రజల పక్షాన... ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్!

## యూజీడీ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను పరిశీలించిన కమిషనర్ వెంకన్న

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్ట్ అమలుకు సంబంధించి నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న






ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పీఎంయూ) పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న అధికారులను ఆదేశించారు. శనివారం నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన కమిషనర్, పీఎంయూ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన కార్యాలయ వసతులు, సాంకేతిక సదుపాయాలు, ఇతర మౌలిక ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. యూజీడీ ప్రాజెక్ట్ నగర మౌలిక వసతుల అభివృద్ధిలో కీలకమైనదని పేర్కొన్న కమిషనర్, సంబంధిత విభాగాల మధ్య సమన్వయంతో పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర స్కూల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

– గణనాథుని ఆకృతిలో విద్యార్థుల వినూత్న ప్రదర్శనలి

మీ వార్త సెప్టెంబర్ 19 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం... రాయినిగూడెంలోని శాస్త్ర స్కూల్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమిష్టిగా గణనాథుని ఆకృతిలో కూర్చొని రూపొందించిన వినూత్న ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు గణపతి నామస్మరణలతో ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర విద్యాసంస్థల గ్రూప్ చైర్మన్ మైనం చంద్రశేఖర్, ధర్మపత్రి సునీత, ప్రిన్సిపాల్ షేక్ జహంగీర్ భాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఐక్యత, భక్తి, సృజనాత్మకత ప్రతిబింబించేలా కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసింది.
గణపతి బప్పా మోరియా!



## చలివాగు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ.



పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల పట్టణంలోని చలివాగు ప్రాంతంలో జరుగుతున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి గారు పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో పరకాల పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## PS Matwada తరపున అభ్యర్థులకు పిలుపు:

ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని ఆసక్తి ఉన్న sı మరియు కానిస్టేబుల్ అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని స్క్రీనింగ్ టెస్ట్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని కోరుతున్నాము.

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



పోలీసు ఉద్యోగార్థులకు స్క్రీనింగ్ టెస్ట్
వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన ూ× మరియు కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత పోలీస్ పరీక్షల కోచింగ్ అందించేందుకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించబడుతుంది. ప్రజాప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ల సహకారంతో ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం నిర్వహించబడుతుంది.
తేదీ: 20-09-2026 (ఆదివారం)
సమయం: ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు
రిజిస్ట్రేషన్: స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనుకునే అభ్యర్థులు కింది +శీశీస్త్రశ్రీవ ఖీశీతీఎ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలి:
https://forms.gle/MnWvoZGhA9mFCXCC6
రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:
19-09-2026 (శనివారం) రాత్రి 8:00 గంటల లోపు.
స్క్రీనింగ్ టెస్ట్ కేంద్రాలు:
వరంగల్: జఖవీ కాలేజీ, దేశాయిపేట
హనుమకొండ: ూఖూ కాలేజీ, రామారం
జనగామ: జజీ×ు ఇంజినీరింగ్ కాలేజీ, యశ్వంతపూర్ క్రాస్ రోడ్
పరకాల: ప్రభుత్వ జూనియర్ కాలేజీ
నర్సంపేట: దీ×ూ కాలేజీ, లక్నేపల్లి
Google Form Link అప్‌డేట్ చేయబడింది. అభ్యర్థులు గమనించగలరు.
--- వరంగల్ పోలీస్ కమిషనరేట్ం.

## విద్యార్థులు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించిన ఎంపీడీవో ప్రీతి రెడ్డి

మనోహరాబాద్ సెప్టెంబర్ 19
మన మీ వార్త ప్రతినిధి



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యూట్రిషన్ మేళాలో ఎంఈఓ వెంకటస్వామి సర్పంచ్ అనూషతో కలిసి విద్యార్థులు తయారుచేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో ప్రీతి రెడ్డి మాట్లాడుతు విద్యార్థినీ విద్యార్థులు సమతుల ఆహారం ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్,తో పాటు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్‌లో 39,855 హియరింగ్స్ పూర్తి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్, సెప్టెంబర్ 19: ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో భాగంగా వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 1,94,395 నోటీసులు జారీ చేయగా, 39,855 హియరింగ్స్ నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. 103 నర్సంపేట 13,460, 106 వరంగల్ తూర్పు 10,236, 107 వర్ధన్నపేట 15,495 నియోజగా వర్గాల వారిగా హియరింగ్స్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అందిన నోటీసులపై హియరింగ్స్‌ను నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేసి, తదుపరి ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## బీరంగూడలో వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు

పటాన్ చేరు సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి :

- మాకం మల్లేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు..
- అన్న దాన కార్యక్రమం..



వినాయక చవితి సందర్భంగా బీరంగూడ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నిర్వాహకులుఅన్నదాత మాకం. పద్మ -మల్లేష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గణనాథుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో గణనాథుడి కృప ఉండాలని ప్రార్థించారు. మరోవైపు శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# హనుమకొండ ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 27న నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఈ నెల 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో పర్యాటక శాఖ వివిధ కార్యక్రమాల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.
శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 27న నిర్వహించే ప్రపంచ దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు



చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపద పై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ,డిఐఈఓలకు సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 24వ తేదీన ఉదయం 6:00 గంటలకు హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాలు, 25వ తేదీన హనుమకొండ పద్మాక్షి జైన దేవాలయం, సిద్దేశ్వరాలయం వద్ద హెరిటేజ్ వాక్ ను పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని పేర్కొన్నారు. హెరిటేజ్ వాక్ లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. 26వ తేదీన ఉదయం 7 గంటలకు తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా చేపట్టే కార్యక్రమాలను ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా అటవీ శాఖ అధికారి ముకుంద రెడ్డి, డీఈవో గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహ రావు, అడిషనల్ డీఆర్డీఏ వెంకటేశ్వర్లు, జీడబ్ల్యూఎంసి సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఇరిగేషన్ ఈఈ మంగీ లాల్, డీఐఈవో గోపాల్, కేంద్ర పురావస్తు అధికారి అజిత్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్ రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండ ఎంపీల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎంపీల్యాడ్స్ పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం ఎంపీల్యాడ్స్ నిధులతో జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీ లాడ్స్ )ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.




ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, టీజీఐడీసీ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులలో పురోగతిలో ఉన్నవాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగతా అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వారం రోజుల్లో ఎంపీల్యాడ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ దేవిక చౌహాన్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, పంచాయతీరాజ్ ఈఈ రాజగోపాల్ రావు, డీఈలు శ్రీనివాస రావు, శిరీష, యుగంధర్, రామ్ దేవ్, కన్సల్టెంట్ టెక్నికల్ నరేందర్ రెడ్డి, టీజీఐడీసీ ఏఈ ఎండీ. అజీజ్ ఖాన్, పంచాయతీ రాజ్ ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనగామఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జనగామ జిల్లా శాఖ నిర్వహణ కమిటీకి ఎన్నికలు 04-10-2026న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. కిరణ్ ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
అదే విధంగా తుది సభ్యుల జాబితాను కూడా ప్రచురించడం జరిగిందన్నారు.
జనగామ జిల్లా శాఖకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరికీ ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల కార్యక్రమం:**
24-09-2026: ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహణ కమిటీ సభ్యుల పదవులకు నామినేషన్ల స్వీకరణ.
స్థలం: రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, జనగామ డివిజన్ ం జిల్లా.
25-09-2026: ఉదయం 10.00 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రచురణ.
స్థలం: రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, జనగామ డివిజన్ ం జిల్లా.
26-09-2026: ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, తుది నామినేషన్ల జాబితా ప్రచురణ, గుర్తుల కేటాయింపు.
స్థలం: రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, జనగామ డివిజన్ ం జిల్లా.
04-10-2026: అవసరమైన పక్షంలో ఎన్నికలు నిర్వహించబడతాయి.
ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.
పోలింగ్ కేంద్రం: ప్రెస్టన్ జూనియర్ కళాశాల, జనగామ. అదే రోజు సాయంత్రం 4.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.
ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు. ఫలితాల ప్రకటన అనంతరం ఆఫీస్ బేరర్ల ఎన్నికలు నిర్వహిస్తారు.
నామినేషన్ ఫీజుగా రూ.10,000/- (పది వేల రూపాయలు) తిరిగి చెల్లించబడని రుసుము చెల్లించాల్సి ఉంటుంది.
నామినేషన్ ఫారాలను ఎన్నికల అధికారిని వ్యక్తిగతంగా సంప్రదించడం ద్వారా (లేదా) ఆయనకు రాతపూర్వకంగా అభ్యర్థన సమర్పించి అధీకృత వ్యక్తి ద్వారా 24-09-2026న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పొందవచ్చని తెలిపారు.
మరిన్ని వివరాల కోసం ఎన్నికల అధికారి ఫోన్ నంబర్ 7995087589ను సంప్రదించాలని సూచించారు.
పోలింగ్ కేంద్రంలో గుర్తింపు కోసం సొసైటీ జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డుతో పాటు ఫోటో గుర్తింపునకు సంబంధించిన ఆధారాన్ని సభ్యులు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కోరారు.







# భీష్మనగర్ లో కార్డన్ అండ్ సెర్చ్

చిట్యాల, సెప్టెంబర్19 (మీ వార్త) :

చిట్యాల మండలంలోని భీష్మనగర్ గ్రామంలో చిట్యాల సీఐ వై సతీష్ ఆధ్వర్యంలో శనివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి ప్రజలకు శాంతిభద్రతలు మరియు నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో నిబంధనలు ఉల్లంఘించిన 22 వాహనాలపై జరిమానాలు విధించారు. అలాగే గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా గుడుంబా విక్రయిస్తున్నట్లు గుర్తించిన ఇద్దరిపై గుడుంబా కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ వై సతీష్ గ్రామస్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా టెకుమట్లలో జరిగిన ఫేక్ గోల్డ్ కేసు వంటి ఘటనలను ప్రస్తావిస్తూ అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద కార్యకలాపాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామంలోకి కొత్తగా లేదా అపరిచిత వ్యక్తులు వచ్చినట్లయితే వారి కదలికలపై అనుమానం ఉన్న సందర్భంలో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్థులకు సూచించారు. గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో చిట్యాల పీఎస్ ఎస్‌హెచ్‌ఓ పోచంపల్లి సతీష్ ఎస్ఐలు రాజన్ కుమార్ ఓంపాల్ మరియు సుమారు 15 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# వరంగల్ జిల్లాలో టి బి ముక్త్ భారత్ అభియాన్

-- జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం
వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





కలెక్టర్ ఆధ్వర్యంలో టి బి ముక్త్ భారత్ అభియాన్ -- జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలో టి బి ముక్త్ భారత్ అభియాన్ కమిటీలను ఏర్పాటు చేసి, టి బి స్క్రీనింగ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.
ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో నిక్షయ్ శివిర్ లు, టి బి స్క్రీనింగ్ శిబిరాలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
జిల్లా స్థాయి నుంచి జెడ్ పి సి ఈ ఓ ద్వారా మండల ప్రత్యేక అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని అన్నారు.
ఎన్ సీ సి కమాండర్లు తమ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు, క్యాంపెయిన్లలో టి బి నివారణ మరియు అవగాహన అంశాలను చేర్చి ప్రజల్లో చైతన్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని టి బి స్క్రీనింగ్ శిబిరాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.
ప్రజల్లో పోషణ, వ్యాధి నిరోధకత, పరిశుభ్రత, దగ్గు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు మరియు టి బి వ్యాధి నివారణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోగ నిరోధక శక్తి తగ్గిన వ్యక్తుల్లో టి బి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండే నేపథ్యంలో, సంబంధిత ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు.
అలాగే, టి బి రోగులకు అవసరమైన పోషక సహాయం అందేలా నిక్షయ్ పోషణ అభియాన్ మరియు నిక్షయ్ మిత్ర కార్యక్రమాల ద్వారా సహకారం అందించేందుకు స్పాన్సర్లను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.
కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లా స్థాయి కమిటీ టి బి ముక్త్ భారత్ అభియాన్ అమలును పర్యవేక్షించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించడం, టి బి స్క్రీనింగ్, అవగాహన, చికిత్స మరియు పోషక సహాయ కార్యక్రమాలను సమీక్షించడం వంటి బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది.
టి బి రహిత వరంగల్ జిల్లా సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రజల భాగస్వామ్యంతో టి బి స్క్రీనింగ్, నివారణ, చికిత్స మరియు పోషక సహాయ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలి.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీ వై.వి. గణేశ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, నర్సంపేట మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సంధ్యా రాణి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి సూపరింటెండెంట్ డా. దామోదరి బాయి, టి బి ప్రోగ్రాం అధికారి డా. అరుణ్ జోషి, డి ఆర్ డి ఓ నాగ పద్మజ, జెడ్ పి సి ఇ ఓ ఎన్. వసంత, ఎన్ సి సి కమాండర్ కెప్టెన్ సదానందం, ఎస్. కీర్తన మాల, ఎన్ సి సి క్యాడెట్లు మరియు మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే జీఎస్సార్..
- కేజీబీవీలో అదనపు తరగతి గదులు, ప్రయోగశాల ప్రారంభోత్సవం

పరకాల ప్రతినిధి మన మీ వార్త



భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు మరియు ఆధునిక ప్రయోగశాలలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్) ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించాలనే లక్ష్యంతో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, హాస్టల్ సౌకర్యాలు, డిజిటల్ విద్యా వనరులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టళ్లలో మరియు నివాస పాఠశాలల్లో మెస్ చార్జీలను పెంచి నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా ఉండేందుకు ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహార (బ్రేక్‌ఫాస్ట్) కార్యక్రమాన్ని అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి సౌకర్యాలు, బోధన విధానం, తాగునీరు, పరిశుభ్రత వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేయగా, ఇంకా అవసరమైన సదుపాయాల గురించి కూడా ఎమ్మెల్యే గారికి వివరించారు.విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి మరింత మెరుగైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి , విద్యాశాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థినులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద పరిశుభ్రంగా ఉంచండి

- డిప్యూటీ కమిషనర్ కు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి
- మండపాల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హామీ

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 19 (మన మీ వార్త)



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అన్ని వినాయక మండపాల వద్ద మున్సిపల్ కార్మికుల చేత పరిశుభ్రంగా చేయుట గురించి బోడుప్పల్ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి కన్వీనర్ ఉప్పరి విజయ్ ఆధ్వర్యంలో, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజకు వినతిపత్రం అందించారు. భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది, అన్ని మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి. కాబట్టి అన్ని మండపాల వద్ద పరిశుభ్రత, మంచినీటి సౌకర్యం గురించి మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సభ్యులు డిప్యూటీ కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ అన్ని మండపాల వద్ద శుభ్రత పరిశుభ్రత గురించి మండప నిర్వహణ ప్రత్యేక అవగాహన కల్పించామని, మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సలహాదారులు బజార్ కిరణ్ గౌడ్, కో కన్వీనర్స్ ఆసర్ల బీరప్ప, ఎస్ఎంఎస్ ప్రగతి, గొల్లపూడి శ్రీనివాసరావు, పద్మ మహేశ్వర్ రెడ్డి, పారిపల్లి రాజేష్ చారి, డి నర్సింగ్ నాయక్, జక్కుల అరుణ్ కుమార్, జడిగే మురళి యాదవ్, నాయకులు దొంతి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇ ఎల్.వి ఫౌండేషన్ భాస్కర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో మెగా జాబ్ మేళా

**చౌటుప్పల్ :** ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఇరుగదిండ్ల భాస్కర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మున్సిపల్ పరిది లక్కారంలోని వివిఆర్ గార్డెన్ లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డా:ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేళాకు 75కు పైగా కంపెనీలు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 3000 మంది అభ్యర్థులు హాజరవ్వగా .. 500 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. వివిధ ప్రైవేట్ సంస్థలు,కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేశారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈఎల్‌వీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఈఎల్‌వీ భాస్కర్ మాట్లాడుతూ.. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (19):



శివ్వంపేట మండల చిన్న గొట్టిముక్కల గ్రామ నివాసుడు వడ్ల సుదర్శన్ చారి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త,వారి సొంత నిధుల నుండి ఆర్థిక సహాయం రూ.5000.ఐదు వేల రూపాయలు మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణరావు ఉప సర్పంచ్ పాపయ్య చారి ఎక్స్ సర్పంచ్ బాలామణి నరేందర్, యాదగిరిరావు బిక్షపతి రావు రామచంద్రావు పట్నం కృష్ణయ్య,బి.కిషన్ నాయక్,ఎక్స్ ఎంపీటీసీ దశరథ్,శంకర్ గౌడ్,జాఫర్ బిక్షపతి చారి,ప్రభు చారి ప్రకాశం చారి,పి శ్రీను సలీం నరహరి,రమేష్,పెంటయ్య సిహెచ్ లక్ష్మయ్య,చిట్టి కాళిదాస్ సిహెచ్ నగేష గ్రామ బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సరస్వతి దేవి వార్షికోత్సవం



విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (19):

మండలంలోని పాంబండ ఉన్నత పాఠశాలలో శనివారం చదువుల తల్లి సరస్వతి దేవి ఎనిమిదో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బుచ్చానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాంబండ గ్రామానికి చెందిన లక్ష్మి, మైసయ్య యాదవ్ దంపతులు పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు భక్తి భావాన్ని అలవర్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. విగ్రహదాత మైసయ్య యాదవ్ విద్యార్థులకు పెన్నులు,బిస్కెట్లు,సీట్లను ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కాసిపేట, సెప్టెంబర్ 19 :(మన మీ వార్త మండల ప్రతినిధి)



ఆదివాసీల హక్కులు, జీవో నంబర్ 3, 1/70 చట్టం అమలు తదితర అంశాలపై శాసనసభలో ప్రస్తావించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు తుడుం దెబ్బ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభలో తుడుం దెబ్బ చేపడుతున్న ఆదివాసీ మార్చ్, ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాలతో పాటు షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని 29 శాఖలకు సంబంధించిన జీవోలను ప్రత్యేక చట్టం ద్వారా అమలు చేయాలని, ఐటీడీఏలో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ కొనసాగించాలని కోరిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు అభినందించారు.ఈ సందర్భంగా శనివారం కాసిపేట మండలంలోని యాప కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆదివాసీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటానికి శాసనసభలో ప్రస్తావన కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు ఆడ జంగు, జిల్లా అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, మండల అధ్యక్షుడు మంగ శ్రీకాంత్, చీక్రం శంకర్, జంగు, మధు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేసే వరకు పోరాటం

కాసిపేట, సెప్టెంబర్ 19 :(మన మీ వార్త మండల ప్రతినిధి)



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు, 22ఏ భూ చట్టం నుంచి భూములను తొలగించే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం కాసిపేట మండలం పల్లంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని గోండుగూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 1,000 రోజులు కావస్తున్నా ఎన్నికల హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. 22ఏ భూ చట్టం కారణంగా పల్లెలు, పట్టణాల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలు తీవ్రంగా మారాయని అన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, బీఆర్ఎస్ సర్పంచులు పేరం మల్లేశ్, కాల్వల శరత్‌కుమార్, ఉపసర్పంచ్ నల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రామచందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు మంజులరెడ్డి, మాజీ సర్పంచులు ఆడే బాదు, అజ్మీరా తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు గోంది వెంకట రమణ, రాంటెంకి వాసుదేవ్, పెంద్రం హనుమంతు, కొడప భీమ్‌రావు, కుమ్మరి శేఖర్, అగ్గి సత్తి, బోయిని తిరుపతి, మోటూరి వేణు, జాడి రామచందర్, సూర్యప్రకాశ్, సురేష్, మధుకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్కల స్వైరవిహారం

కాసిపేట, సెప్టెంబర్ 19 : (మన మీ వార్త మండల ప్రతినిధి)



మండలంలోని సోమగూడెం(కే) గ్రామంలో శనివారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. కుక్క దాడిలో ఓ మహిళతో పాటు వృద్ధుడు గూడ హనుమంతు తీవ్రంగా గాయపడ్డారు. కుక్కల బెడద నివారించాలని గతంలో పలుమార్లు అధికారులకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఇదే గ్రామంలో లక్ష్మీనారాయణ అనే బాలుడు, నారాయణ అనే దివ్యాంగుడిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు ఇప్పటివరకు శాశ్వత చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. శనివారం ఉదయం కాసిపేట గ్రామంలోనూ ఓ పిచ్చికుక్క పలువురిపై దాడి చేసి ఓ మహిళ, ఓ ఆటో డ్రైవర్‌ను గాయపరిచినట్లు తెలిపారు. కాసిపేట గ్రామంలోని నాలుగో వార్డులోనూ కుక్కల బెడద తీవ్రంగా ఉందని, రత్నం, సన్నీ, దుర్గం అశోక్, నాగురారపు శంకరమ్మ తదితరులు కుక్కల దాడికి గురైనట్లు స్థానికులు పేర్కొన్నారు. రోజురోజుకూ కుక్కల సంఖ్య, దాడులు పెరుగుతున్నా సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి పిచ్చికుక్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు, కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బ్లాస్టింగ్ సమస్యకు పరిష్కారం చూపాలి

కాసిపేట, సెప్టెంబర్ 19: (మన మీ వార్త మండల ప్రతినిధి)



మండలంలోని సోమగూడెం(కే) గ్రామ పరిధిలోని ట్యాంక్ బస్తీ, ఎన్టీఆర్ కాలనీ గ్రామాలు కళ్యాణిఖని ఉపరితల గని బ్లాస్టింగ్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ సమయంలో దుమ్ము, ధూళితో పాటు పేలుడు మందు వాసన వస్తోందని, ఇండ్లు, గోడలు, రేకులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యల నుంచి తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ శనివారం సబ్ కలెక్టర్ బెల్లంపల్లి కార్యాలయంలో ఏవో ఎండీ ఖాదర్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ కునుసోత్ చైతన్య ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.తమ గ్రామాలను ముంపు ప్రాంతాలుగా ప్రకటించి, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసం, పునరావాస ప్యాకేజీ (ఆర్అండ్ఆర్) అందించాలని కోరారు. అలాగే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బ్లాస్టింగ్ కారణంగా ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నందున సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# మన అమ్మ హాస్పిటల్‌లో క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

మీ వార్త సెప్టెంబర్ 19 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కేంద్రం.... నిమ్స్‌లో సాధ్యం కానిది.. సూర్యాపేటలో సుసాధ్యం సూర్యాపేట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి 45 రోజులుగా మంచానికే పరిమితమైన యువకుడికి సూర్యాపేటలోని మన అమ్మ హాస్పిటల్‌లో డాక్టర్ దాచేపల్లి సుధీర్ అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. పెన్‌పహాడ్‌కు చెందిన మాజీ జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వరరావు కుమారుడు సంపత్ తుంటి జాయింట్‌లోని ఎసిటాబులం భాగం విరిగి, తొడ ఎముక స్థానభ్రంశం చెందడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందినప్పటికీ ఆపరేషన్ క్లిష్టమని చెప్పడంతో కుటుంబ సభ్యులు చివరకు మన అమ్మ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. డాక్టర్ సుధీర్ ఐదు రోజుల క్రితం క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతం చేశారు. ఆపరేషన్ అనంతరం రెండు రోజుల్లోనే సంపత్‌ను కూర్చోబెట్టడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.మా కుమారుడికి మరో జీవితం ఇచ్చారు.. డాక్టర్ సుధీర్ నిజంగా దేవుడిలాంటి వారు" అని మాజీ జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వరరావు భావోద్వేగంతో పేర్కొన్నారు.

## దోమల నివారణకు ఈకో ఫ్రెండ్లీ దోమల మంధు పిచికారి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (19):



గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం దోమల నివారణకు చర్యలు చేపట్టారు.సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి డ్రైనేజీ కాలువలో,నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో,కందకాలలోని నీటిలో,మురుగు కాలువల్లో పర్యావరణహిత దోమల నివారణ మందును పారిశుద్ధ్య కార్మికులతో పిచికారి చేయించారు. దోమల వృద్ధిని అరికట్టడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు .ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి,వార్డు సభ్యులు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో మహిళపై దొంగల దాడి బంగారు పుస్తెలతాడు లాగిన దుండగులు

– దొంగలను పట్టుకున్న యువకులు పోలీసులకు అప్పగింత

సెప్టెంబర్ 19 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి





వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం రాత్రి దొంగలు ఓ మహిళ పుస్తెలతాడు లాగిన సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన ఉప్పల కమలమ్మ శనివారం రోజు వెల్దుర్తిలో మార్కెట్ కావడంతో కూరగాయలు కొనుగోలు చేసుకుని ఇంటికి వెళ్తుండగా అప్పటికే కాపు కాసిన దొంగలు ఇంటి దగ్గరికి వెళ్తుండగా ఉప్పల నెల్లూరమ్మ ఇంటి సమీపంలో ఇద్దరు దొంగలు కమలమ్మ మెడలోని బంగారు పుస్తెలతాడు లాగడంతో ఆమె చేతిలో ఉన్న కూరగాయల బస్తతో నివారించడంతో చేను కింద పడింది. అప్పటికి అక్కడ యువకులు దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఒక్కసారిగా ఈ ఘటన జరగడంతో మహిళలు భయభ్రాంతులకు గురయ్యారు. దొంగలను పట్టుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## పలు కాలనీలలోని గణపతి మండపాలను సందర్శించిన - సింగిరెడ్డి పద్మారెడ్డి

ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద పంపిణీ



బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 19 (మన మీ వార్త)



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు గణపతి ఉత్సవాల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, భీమ్ రెడ్డి నగర్ కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, వెస్ట్ బీమ్ రెడ్డి నగర్ కాలనీ, మేడిపల్లి బొడ్రాయి వద్ద నిర్వహిస్తున్న వినాయక మండపాలను సందర్శించి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాన్ని సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించాడు. శ్రీ విఘ్నేశ్వరుని కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తున్న మండప నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాపూర్ ఎస్సీ స్మశాన వాటికలో విజయవంతంగా బోరు ఏర్పాటు

అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన - తుంగతుర్తి రవి

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 19(మన మీ వార్త)





మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ పర్వతాపూర్ ఎస్సీ స్మశాన వాటికలో శనివారం రోజున బోరు వేసే కార్యక్రమంవిజయవంతంగా పూర్తయింది. వేసిన బోరులో నీరు పడటంతో స్మశాన వాటికకు నీటి సదుపాయం కలగనుంది. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ బోరు పనులకు సహకరించి, కార్యక్రమం విజయవంతం కావడానికి చొరవ చూపిన డిప్యూటీ కమిషనర్ శైలజ గారికి, ఏఈ గారికి సంబంధిత అధికారులకు 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవిహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్మశాన వాటికలో నీటి సదుపాయం కల్పించేందుకు అధికారులు అందించిన సహకారం అభినందనీయమనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, మేడిపల్లి డివిజన్ ఉపాధ్యక్షులు యాసారం నగేష్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, యాసారం సురేష్, యాసారం ప్రభాకర్, యాసారం నరేష్, యాసారం విఘ్నేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాసారం సాయికుమార్, బద్దల సురేష్, పాముకుంట్ల లక్ష్మయ్య, మిర్యాల కిరణ్ కుమార్, నానపురం దానయ్య,పర్వతాపూర్ ఎస్సీ స్మశాన వాటిక సభ్యులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. పర్వతాపూర్ ఎస్సీ స్మశాన వాటికలో బోరు విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన తుంగతుర్తి రవి, ప్రజా అవసరాల కోసం సహకరించిన అధికారులకు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జి దొంతమూరు–నల్లమిల్లి బీటీ రోడ్డుకు నల్లమిల్లి శంకుస్థాపన

అరాచక వాదులనే ప్రజలు మిమ్మల్ని దూరం పెట్టారు: ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూ.గో.జిల్లా** : అవినీతి జరిగిపోయింది, అరాచకం జరిగిపోతుంది రామకృష్ణారెడ్డి, ఆయన కొడుకు ఆధ్వర్యంలో అరాచకం చేసేస్తున్నారు అని వైసిపి నేతలు మాట్లాడుతున్నారని మీరు అరాచకవాదులనే మిమ్మల్ని ప్రజలు దూరంగా పెట్టారనే సంగతి మరిచిపోయారా అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిలదీశారు. శనివారం రంగంపేట మండలం జి దొంతమూరులో రూ .2 కోట్లతో అభివృద్ధి చేసే జి దొంతమూరు–నల్లమిల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ వైసిపి నాయకులు ఆధ్వర్యంలో వారి గ్రావెల్ ధన దాహానికి చుక్కమ్మ చుక్క రాయుడు కొండని బోడిగుండు చేసి రూ.2.56 కోట్లతో మనం నిర్మించిన రోడ్డు ఛిద్రం చేయడం జరిగిందని ఆరోపించారు. గ్రామ దేవతల సెంటిమెంట్ ని కూడా కాలరాసి కొండని కొల్లగొట్టేసారని ఎమ్మెల్యే విమర్శించారు. కాకినాడ రాజమండ్రి కెనాల్ రోడ్డు కూడా బ్లాక్లిస్టులో పెట్టారని దానికి నిధులు రావని చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ సంక్షేమం లేదు సంక్షేమం లేదు మేము నవరత్నాలు చేశాము అని చెప్తున్నారని నవరత్నాలు చేశారో నవరత్నాల తైలం పూసారో అందరికీ తెలిసిందే అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. కెనాల్ రోడ్డు పూర్తిగా ఫోర్ లైన్ చేసేందుకు ముందుకు వెళ్లడం జరుగుతుందని, పిపిపి మోడల్ లో ఏమైనా ఆలస్యం అవుతుందేమోనని ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం హ్యామ్ కొన్ని రోడ్లు తీసుకోమనడం దానిలో ఈ రోడ్డు చేర్చితే త్వరితగతిన అవుతుందని ఆలోచనతో మంత్రితో మాట్లాడటం దానికి అంగీకరించడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. ఏది ఏమైనా కెనాల్ రోడ్ ని వచ్చే పుష్కరాల నాటికి మొదలుపెట్టే అవకాశం ఉందని దాదాపు 750 కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా అనపర్తి ఏరియా ఆసుపత్రి ఈ విధంగా అభివృద్ధి చేశామో అందరికీ తెలిసిన సంగతేనని అన్నారు. అదేవిధంగా మరికొన్ని రోడ్లు కూడా నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. అరాచకాల సంగతి వస్తే నా మీద 39 కేసులు, ఒక కేసులో 20 రోజులు సెంట్రల్ జైల్లో రిమాండ్ మీద ఉండటం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. సాక్షాత్తు చంద్రబాబు నాయుడు నడుచుకుంటూ వచ్చారని ఇంతకన్నా అరాచకం ఏమిటంటే ఏడు కిలోమీటర్లు నడిచారని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు.ఇంకా పలు విషయాలు వెల్లడించి ఎమ్మెల్యే నల్లమిల్లి విమర్శలు గుప్పించారు.కాగా ఏడిబి రోడ్డు నుండి పెద రాయవరం వరకు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐస్టా-2026 జాతీయస్థాయి టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం హర్షణీయం









పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల

**భద్రాది కొత్తగూడెం :** జాతీయస్థాయి టెన్నిస్ క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం లో కొత్వాల ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్‌ను పాల్వంచ పట్టణంలో నిర్వహించడం హర్షణీయమని పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ 8వ డివిజన్ శ్రీనివాసకాలనిలో శ్యామలా గోపాలన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. రెండవరోజు పోటీల సందర్భంగా శనివారం కొత్వాల పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులతో కలిసి టెన్నిస్ క్రీడను తిలకించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జాతీయస్థాయి లో టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ టోర్నమెంట్లో 80–85 సంవత్సరాల వయస్సు మీరినవారు కూడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషమన్నారు. క్రీడాకారులు ప్రతిభ కనపరిచి పాల్వంచకు మంచి పేరు తీసుకురావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై. వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, కందుకూరి రాము, బూసి శ్రీను, వాసు, అజిత్ , తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లతో లక్ష్మీ గణపతికి కనువిందైన అలంకరణ



**ఇల్లందు :** రూ.2.40 లక్షల నోట్లతో ప్రత్యేక శోభ.. మద్రాస్ తండాలో భక్తులను ఆకట్టుకుంటున్న లక్ష్మీ గణపతి టేకులపల్లి, సెప్టెంబర్ 19: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామంలో లక్ష్మీ గణపతికి నిర్వహించిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సేవాలాల్ సేన వినోద్ నాయక్, స్టార్ బాయ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి వినూత్న రీతిలో అలంకరణ చేపట్టారు.వినాయకుడి విగ్రహాన్ని కరెన్సీ నోట్లతో అత్యంత ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు కనువిందు చేశారు. ఈ ప్రత్యేక అలంకరణ కోసం సుమారు రూ.2 లక్షల 40 వేల విలువైన కరెన్సీ నోట్లను వినియోగించినట్లు నిర్వాహకులు తెలిపారు. లక్ష్మీదేవి అనుగ్రహానికి ప్రతీకగా భావించే విధంగా గణపతికి చేసిన ఈ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులను ఆకట్టుకుంటున్న ప్రత్యేక అలంకరణ : మద్రాస్ తండాలో ఏర్పాటు చేసిన లక్ష్మీ గణపతిని దర్శించుకునేందుకు గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. కరెన్సీ నోట్లతో అలంకరించిన గణపతిని చూసి భక్తులు ప్రత్యేకంగా ఆకర్షితులవుతున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నారు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు స్టార్ బాయ్స్ యూత్ కమిటీ సభ్యులు చేస్తున్న ఏర్పాట్లపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. వినూత్న ఆలోచనతో లక్ష్మీ గణపతికి ప్రత్యేక అలంకరణ చేపట్టి భక్తులను ఆకట్టుకుంటున్న స్టార్ బాయ్స్ యూత్ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

# దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీ

దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీగా ఉందని, విద్యార్థులు ప్రశ్నలు అడగడం కూడా ఆ వ్యవస్థకు ఏ మాత్రం ఇష్టం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం రోజు మధ్యప్రదేశ్ ఇండోర్‌లో నిర్వహించిన ఛాత్రోం కీ గూంజ్ (విద్యార్థుల గొంతుక) కార్యక్రమంలో ఆయన విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, విద్యా వ్యవస్థ, దేశంలోని సంస్థల పనితీరుపైనా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులే దేశ భవిష్యత్తు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. విద్యార్థుల్లేకుండా ఏ దేశమూ గొప్పగా ఎదగలేదని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రశ్నలు అడగడం, వ్యవస్థను ప్రశ్నించడం అనేది ప్రజాస్వామ్యానికి అవసరమని, కానీ ఇక్కడ విద్యార్థులు ప్రశ్నలు అడగటం వల్లే వ్యవస్థ వారిని భయపెడుతోందని రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు.

విద్యార్థులు ప్రశ్నలు అడుగుతారని ముఖ్యంగా రాజకీయ నాయకుల కుటుంబ సభ్యుల ఎదుగుదల, దేశంలోని వ్యాపార రంగంలో కొందరి ఆధిపత్యం, న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల పనితీరుపైనా ప్రశ్నలు అడుగుతారని రాహుల్ గాంధీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి, అంధభక్తుకు ఉన్న వ్యత్యాసం గురించి రాహుల్ స్పష్టంగా వివరించారు. 'విద్యార్థి నిరంతరం ప్రశ్నలు అడుగుతాడు. కొత్త విషయాల్ని తెలుసుకోవాలనే కుతూహలంతో ఉంటాడు. విద్యార్థి కాబట్టే అమిత్ షా కుమారుడు క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్‌గా ఎలా అయ్యాడు? ఇద్దరు వ్యక్తులు దేశంలోని వ్యాపారాలన్నింటినీ ఎలా కబ్జా చేశారు? న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం తమ బాధ్యతల్ని ఎందుకు సరిగా నిర్వహించడం లేదు.' అని ప్రశ్నిస్తున్నాడని రాహుల్ అన్నారు.



అదే అంధభక్త్ గురించి ప్రస్తావించిన రాహుల్ గాంధీ– 'అంధభక్తుడు ఎలాంటి ప్రశ్నలు అడగడు. మోదీని విష్ణువు అవతారంగా భావిస్తూ తనదైన ఊహా ప్రపంచంలో బతుకుతాడు. అంధ్‌భక్త్ పిరికివాడు. మన పాఠశాలలు, కాలేజీల పరిస్థితి ఎందుకు దిగజారింది? మౌలిక సదుపాయాలు ఎందుకు దెబ్బతిన్నాయి? ప్రశ్నాపత్రాలు ఎందుకు లీక్ అవుతున్నాయో అంధ్‌భక్త్ ఎప్పటికీ ప్రశ్నించడు.' అని రాహుల్ అన్నారు. అందుకే ప్రశ్నలు అడిగే విద్యార్థుల్ని కాకుండా, అసలేం ప్రశ్నలు వేయకుండా నమ్మే వ్యక్తుల్ని వ్యవస్థ కోరుకుంటోందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సంతోషంగా లేరని, అసౌకర్యంగా, ఒత్తిడిలో ఉన్నారని, వారి భవిష్యత్తుపై వారికి స్పష్టమైన నమ్మకం కూడా కనిపించట్లేదని అన్నారు.

### ఆ ఆరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు: రాహుల్ గాంధీ

ఇదే సమయంలో దేశంలోని ప్రస్తుత వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేస్తూ– ఈ వ్యవస్థ వెనుక ఆరుగురు కీలక వ్యక్తులు ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో పాటు పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీల పేర్లను ప్రస్తావిస్తూ వీరే వ్యవస్థను నడిపిస్తున్నారని ఆరోపించారు. అజిత్ డోభాల్ సోషల్ మీడియా సహా అనేక వ్యవస్థల్ని నియంత్రిస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలపై నిఘా పెట్టి సమాచారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా కు చేరవేస్తారని ఆరోపించారు. ఇంకా వివిధ సంస్థల్లో తమకు అనుకూల వ్యక్తులనే వ్యవస్థ నియమించుకుందని మండిపడ్డారు. మోహన్ భాగవత్ సిద్ధాంతపరమైన అంశాల్ని పర్యవేక్షిస్తారని, ఇంకా అంబానీ, అదానీ వ్యవస్థకు ఇరువైపులా ఆర్థిక శక్తులుగా ఉన్నారని అన్నారు.

తన ప్రసంగంలో ఇంకా ఇతర సమస్యలపై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 10 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇంకా సుమారు లక్ష పాఠశాలలు మూతపడ్డాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. మూతపడ్డ పాఠశాలల్లో 55 శాతం ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత వంటి అంశాలపై విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఛాత్రోం కీ గూంజ్ ప్రచారం ద్వారా కాంగ్రెస్ విద్యార్థులు, యువత సమస్యల్ని తెలుసుకుంటోంది. ముఖ్యంగా పలు పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలు, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న ఫీజులు, ఉద్యోగ నియామకాల్లో సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలపై పోరాడుతోంది. ఇప్పటికే కొద్ది నెలలుగా రాహుల్ గాంధీ దేశంలోని పలు నగరాల్లో (కోటా, డేహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్, పుణె) ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు.

# నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

భారతదేశంలో ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలం ముగింపు దశకు చేరుకుంది. దేశంలో రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైంది. 2026, సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు వెనక్కి వెళ్లినట్లు భారత వాతావరణ శాఖ (×వీణ) తెలిపింది. సాధారణంగా సెప్టెంబర్ 17 నాటికే రాజస్థాన్ నుంచి ఈ నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా, ఈ ఏడాది 2 రోజులు ఆలస్యంగా తిరోగమనం ప్రారంభమైంది. ఐఎండీ ప్రకారం రాబోయే 3 నుంచి 4 రోజుల్లో రాజస్థాన్‌లోని ఇతర ప్రాంతాలతో పాటుగా పంజాబ్, కచ్, సౌరాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుంచి కూడా ఈ రుతుపవనాలు వెనక్కి వెళ్లడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

### జూన్ 4న కేరళలోకి ఎంట్రీ– జులై 9న దేశమంతటా విస్తరణ

ఇక ఈ ఏడాది జూన్ 4న కేరళలోకి తొలుత నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. తర్వాత క్రమక్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. జులై 9 నాటికి దేశం మొత్తం రుతుపవనాలు వ్యాపించాయి. ఇప్పుడు సెప్టెంబర్ మూడో వారంలో పశ్చిమ రాజస్థాన్ నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైంది. అయితే ఈ సారి నైరుతి రుతుపవనాల సీజన్‌లో దేశవ్యాప్తంగా వర్షపాతం ఆశించిన స్థాయిలో లేదు. ఐఎండీ డేటా ప్రకారం జూన్ 4 నుంచి సెప్టెంబర్ 19 వరకు దేశవ్యాప్తంగా చూస్తే వర్షపాతం లోటు 15 శాతంగా ఉంది. వర్షపాతం లోటు అధికంగా ఉన్న ప్రాంతాల్లో దక్షిణ ద్వీపకల్పం ఉంది. దేశంలోనే అత్యధికంగా



ఇక్కడ ఏకంగా 29 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

### ఒక్క జులైలోనే అధిక వర్షపాతం నమోదు

ఈ రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు జులై నెలలో మాత్రమే అధిక వర్షపాతం నమోదైంది. అంటే ఈ ఒక్క నెలలోనే సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షపాతం (సర్‌ప్లస్) నమోదైందన్నమాట. జులై నెలలో సగటు సాధారణ వర్షపాతం 280.5 మిల్లీమీటర్లు కాగా, ఈ ఏడాది జులైలో ఏకంగా 283.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంతకుముందు జూన్ నెలలో పరిస్థితి భిన్నంగా ఉంది. వాస్తవానికి రుతుపవనాలే పలు ప్రాంతాల్లో కాస్త ఆలస్యంగా వచ్చాయంటే, వర్షాలు కూడా అంతంత మాత్రంగానే కురిశాయి. సాధారణంగా జూన్‌లో 165 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 106.8 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. దీంతో జూన్ నెలలో దేశవ్యాప్తంగా చూస్తే 35 శాతం లోటు వర్షపాతం (డెఫిసిట్) నమోదైంది.

గత నెల ఆగస్టులో కూడా పరిస్థితులు ఏమంత మెరుగ్గా లేవు. ఆగస్ట్ 31న ఐఎండీ నెలవారీగా విడుదల చేసే డేటా ప్రకారం చూస్తే ఆగస్టులో దేశవ్యాప్తంగా 213.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 2001 తర్వాత ఆగస్ట్ నెలలో నమోదైన ఏడో అత్యల్ప వర్షపాతం ఇదే కావడం గమనార్హం.

### ఎల్‌నినో ఎఫెక్ట్‌తోనే లోటు వర్షపాతం

ఈ 2026 ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షపాతం తగ్గడానికి ప్రధాన కారణాల్లో పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడటం. సదర్న్ ఆసిలేషన్ (జుచీూా) అనే వాతావరణ వ్యవస్థలోని 3 దశల్లో ఈ ఎల్‌నినో ఒకటి. ఇక్కడ పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులతో పాటు ఇంకా వాతావరణ మార్పులు కూడా సంభవించే పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల వర్షపాతాలు తగ్గడమే కాకుండా వాతావరణంలో వేడి విపరీతంగా పెరుగుతుంది. సకాలంలో వర్షాలు కురవవు. అదే విధంగా అకాలంగా ఉరుములు, మెరుపులు సహా వడగండ్ల వానలకు దారితీస్తుంది. కొన్ని చోట్ల కురవాల్సిన దాని కంటే తక్కువగా, కొన్ని చోట్ల అకాలంగా కురుస్తుంటాయి. రుతుపవనాలు ముగిసే సమయంలో అకస్మాత్తుగా భారీ వర్షాలు కూడా పడే ప్రమాదం ఉందని గతంలోనే ఐఎండీ హెచ్చరించింది. ఇక ఎల్‌నినోకు వ్యతిరేకంగా ఉండే దశను లా నినా (ㆍఖ చీఱఅఖ) అని పిలుస్తారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. మధ్యలో న్యూట్రల్ ఫేజ్ కూడా ఉంటుంది.

# టీఎంసీ పేరు, గుర్తు వివాదం
# ఈసీ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మమత

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు ఇప్పుడు న్యాయస్థానం ముందుకు చేరాయి. పార్టీ పేరు, ఎన్నికల గుర్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ నేత మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పార్టీకి చెందిన రెండు వర్గాలు– ఏఐటీసీ పార్టీ పేరు, గుర్తు, సంస్థాగత నియంత్రణపై హక్కు కోరుతున్న నేపథ్యంలో అసలు పేరు, గుర్తును తాత్కాలికంగా నిలిపివేసింది. 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరుతో పాటు పార్టీకి రిజర్వ్ చేసిన 'పూలు, గడ్డి' గుర్తును రెండు వర్గాలు ఉపయోగించకూడదని ఈసీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పార్టీపై హక్కు విషయంలో తుది నిర్ణయం తీసుకోవడానికి మరింత పరిశీలన అవసరమని స్పష్టం చేసింది. ఈ వివాదంపై మమతా బెనర్జీ వర్గం, ప్రత్యర్థి వర్గం ప్రతినిధుల వాదనలు విన్న అనంతరం ఈసీ ఈ నిర్ణయానికి వచ్చింది. ఎన్నికల గుర్తుల కేటాయింపునకు సంబంధించిన 1968 నాటి నిబంధనల ప్రకారం వివాదాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించాల్సి ఉందని ఎన్నికల సంఘం పేర్కొంది.

### రెండు వర్గాలకు కొత్త పేర్లు, గుర్తులు

అక్టోబర్ 6న జరగనున్న బంగాల్ అసెంబ్లీ ఉపఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రెండు వర్గాలకు ఈసీ తాత్కాలికంగా కొత్త పేర్లు, గుర్తులు కేటాయించింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరు, 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును కేటాయించింది. మరో వర్గానికి 'డెమొక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఎన్వలప్' గుర్తు ఇచ్చింది. ఈ కేటాయింపులు ప్రస్తుతం జరగనున్న ఉపఎన్నికల కోసం మధ్యంతరంగా వర్తిస్తాయని ఈసీ పేర్కొంది.

### 'పార్టీ గుర్తింపు కోల్పోవడం బాధాకరం'

ఈసీ నిర్ణయంపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పార్టీ పేరు, గుర్తును కోల్పోవడాన్ని తల్లి తన బిడ్డను



కోల్పోయిన బాధతో పోల్చారు. ఈ పరిణామాన్ని దేశ ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డేగా అభివర్ణించారు. అయితే ఈసీ ఏర్పాటు చేసిన మధ్యంతర వ్యవస్థను తుది పరిష్కారంగా అంగీకరించబోమని మమత స్పష్టం చేశారు. పార్టీ అసలు పేరు, సంప్రదాయ గుర్తును తిరిగి పొందేందుకు రాజకీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తానని ప్రకటించారు. మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌లో ఎన్నికల సంఘంతో పాటు బంగాల్? అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న రితబ్రత బెనర్జీని ప్రతివాదులుగా చేర్చారు. ఈసీ తీసుకున్న మధ్యంతర నిర్ణయాన్ని రద్దు చేసి, పార్టీ అసలు పేరు, గుర్తుపై తమ హక్కును కొనసాగించేందుకు అనుమతించాలని ఆమె న్యాయపరమైన సవాల్ చేశారు.

### ఉపఎన్నికల నేపథ్యంలో కీలక పరిణామం

బంగాల్‌లోని నందిగ్రామ్, రేజీనగర్ అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 6న ఉపఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు అక్టోబర్ 9న జరగనుంది. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు ఏ పేరుతో, ఏ గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగుతాయన్న అంశానికి ప్రాధాన్యత ఏర్పడింది. అయితే ఉప ఎన్నికలకు సమయం దగ్గపడుతోన్న వేళ మమత వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి రబియుల్ ఆలం చౌదరి రేజినగర్ ఉప ఎన్నిక బరి నుంచి వైదొలిగారు. తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు. మమత వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ శుక్రవారం నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి వైదొలిగారు. ఈ మరుసటిరోజే మరో అభ్యర్థి కూడా వెనక్కి తగ్గడం గమనార్హం.

### అసలు వివాదం ఎలా మొదలైంది?

టీఎంసీలో ప్రస్తుత సంక్షోభానికి 2026 అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్టీలో ఏర్పడిన విభేదాలు నేపథ్యంగా నిలిచాయి. క్రమంగా ఈ విభేదాలు శాసనసభా పక్షానికి, ఆ తర్వాత పార్లమెంటరీ విభాగానికీ విస్తరించాయి. పార్టీ అంతర్గత విభేదాల నేపథ్యంలో 58 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీని శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఎన్నుకున్నారని, స్పీకర్ నుంచి గుర్తింపు పొందారని వార్తా నివేదికలు పేర్కొన్నాయి. దీంతో టీఎంసీ తన 28 ఏళ్ల చరిత్రలో మొదటి పెద్ద విభజనను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. తర్వాత ఈ వివాదం పార్లమెంటుకూ చేరింది. 20 మంది లోక్‌సభ సభ్యులు ప్రత్యేక బ్లాక్‌గా వ్యవహరించేందుకు స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయడం ద్వారా విభేదాలు మరింత స్పష్టమయ్యాయి. ఈ పరిణామాల మధ్య పార్టీ పేరు, గుర్తుపై ఇరు వర్గాల హక్కుల పోరు ఎన్నికల సంఘం ముందుకు వెళ్లింది.

## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది

రానున్న 20 ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ధీమా వ్యక్తం చేశారు. దేశం భారీ మార్పులతో అద్భుతమైన భవిష్యత్తు వైపు దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. ప్రస్తుతం 4 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న భారత జీడీపీ రానున్న రెండు దశాబ్దాల్లో 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని డోభాల్ వెల్లడించారు. ప్రధాని మోదీ చెప్పినట్లే 2047 వరకు ఉన్న సమయం నిజంగా 'అమృత కాలం' అని ఆయన అభివర్ణించారు. ఇలాంటి పరివర్తనాత్మక యుగంలో జీవిస్తున్న విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని చెప్పారు. ఉత్తరాఖండ్‌లోని ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ మేరకు ప్రసంగించారు.

"నేటి యువతరం ముందు ఎన్నో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మీ ముందు తరాల వారు బానిసత్వంలో మగ్గిపోతూ ఎన్నో కష్టాలు పడ్డారు. ఇప్పుడు మీ ముందున్నటువంటి అవకాశాలు వారికి రాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులు మీ కోసం మరింత అనుకూలంగా మారాయి. వృద్ధి సాధించడంలో ఏ దేశానికైనా సాంకేతికత అత్యంత కీలకమైన చోదక శక్తిగా ఉండే దశలోకి మీరు అడుగుపెడుతున్నారు. సమయం మీకు అనుకూలంగా ఉంది. మీలో అపారమైన శక్తి ఉంది. మీ ముందు ఇంకా ఎన్నో దశాబ్దాల భవిష్యత్తు ఉంది. రానున్న ఆరు, ఏడు దశాబ్దాల కాలంలో మీరు ఎన్నో అద్భుతాలను సాధించగలుగుతారు. అంతేకాదు, మీ జీవిత ప్రయాణంలో శ్రీరాముడి వలే ధైర్యంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే, రాముడు చూపించిన ధైర్యసాహసాల కారణంగానే రాక్షస సంహారం కోసం విశ్వామిత్ర మహర్షి ఆయన్ను ఎంచుకున్నారు."

### 'సొంత విధానాన్ని రూపొందించుకోవాలి'

ఒక నాయకుడిగా ఎదగడానికి సొంత విధానాన్ని రూపొందించుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం చాలా కీలకమని అజిత్ డోభాల్? పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కెరీర్ ప్రారంభ రోజుల్లో సిక్కింలో పనిచేసిన అనుభవాలను ఆయన పంచుకున్నారు. "అప్పట్లో నేను ఐపీఎస్ అధికారిగా ఉన్న సమయంలో సిక్కింలో ఇంటెలిజెన్స్ ఇన్‌ఛార్జ్‌గా నన్ను నియమించారు. ఆ వృత్తికి నేను కొత్త. అంతేకాదు, అప్పుడు సిక్కిం ఇంకా భారత్?లో పూర్తిగా విలీనం కాలేదు. ఆ ప్రక్రియ జరుగుతోంది. ఆ సమయంలో, సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షించడం, పీఎల్ఏ కదలికలు, చైనా సైన్యం కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించడం వంటి బాధ్యతల్లో ఒకటిగా ఉండేవి. ఒకసారి, సరిహద్దు ప్రాంతంలో ఇంటెలిజెన్స్ మిషన్ (గూఢచారి కార్యకలాపం) చేపట్టాం. ఆ సమయంలో సరిహద్దు దాటించి వెళ్లిన ఒక నిఘా బృందం నిర్ణీత సమయంలోగా తిరిగి రాలేకపోయింది. వాళ్లు, అసలు బతికి ఉన్నారో లేదో, వారికి ఏమైందో తెలియకపోవడం వృత్తిపరంగానే కాకుండా మానవీయ కోణంలో కూడా నాకు తీవ్ర ఆందోళన కలిగించింది. అప్పుడు నాకు ప్రధాన కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. 'నువ్వు కొంతమందిని అవతలి వైపుకు పంపావా?' అని పై అధికారి నన్ను ప్రశ్నించారు. నేను, 'నాకు తెలియదు. వారు ఇప్పటికే రావాల్సింది, కానీ రాలేదు' అని చెప్పాను. అప్పుడు ఆయన, 'వారు ఇప్పుడు చైనా అదుపులో ఉన్నారు' అని చెప్పారు. ఆ తర్వాత చైనా వాళు వారిని పట్టుకుని విచారించి చర్చలు లేదా ఒప్పందం తర్వాత తిరిగి పంపించారు. అనంతరం ఆ విషయంపై విచారణ చేపట్టారు. ఆ సమయంలో నా కెరీర్ ముగిసిపోయిందని భావించా. మళ్లీ కొత్త కెరీర్ మొదలుపెట్టాల్సి వస్తుందని అనుకున్నా. కానీ, అందులో నా తప్పేమీ లేదని తేలింది" అని డోభాల్? పేర్కొన్నారు.

## బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం

2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేస్తోందని, ఇందులో యువత పాత్ర చాలా కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్ వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) దేశ యువతకు కొత్త కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నాయని అన్నారు. కొత్త మార్కెట్లకు భారత వ్యాపారులు చేరుకోవడంతో పాటు, యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాల ఆధారంగా కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యువతను ఉద్దేశించి ప్రధాని ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా 51వేల మందికి నియామకపత్రాలు అందజేశారు. భారత్ ఇప్పటివరకు వివిధ దేశాలతో 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని మోదీ తెలిపారు. వీటి ద్వారా భారత వ్యాపారులకు కొత్త భాగస్వామ్యాలు, కొత్త మార్కెట్లు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. అదే సమయంలో యువతకు కెరీర్‌లో కొత్త మార్గాలు తెరుచుకుంటున్నాయని పేర్కొన్నారు. భారత యువత నైపుణ్యాలు, ప్రతిభపై ప్రపంచ దేశాల్లో విశ్వాసం పెరుగుతోందని మోదీ అన్నారు. ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, యువత నుంచి ప్రపంచానికి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవల్లో చేరుతున్న యువత ప్రతి నిర్ణయంలోనూ దేశాన్ని అభివృద్ధి, స్వావలంబన దిశగా తీసుకెళ్లే ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. యువతకు ఇతర యువత పట్ల ప్రత్యేక బాధ్యత ఉందని చెప్పారు.

ఇటీవల ముగిసిన బ్రిక్స్ సదస్సును ప్రధాని మోదీ ప్రస్తావించారు. బ్రిక్స్ సహకారం కేవలం ప్రభుత్వాలకే పరిమితం కాకూడదని అన్నారు. భారత పారిశ్రామికవేత్తలు, రైతులు, మహిళలు, యువత కూడా ఈ భాగస్వామ్యంలో చురుకైన భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో దేశ యువత తమ నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.


### 'నాగరిక్ దేవో భవ' స్ఫూర్తితో సేవ

ప్రతి రంగంలోనూ శరవేగంగా మార్పులు జరుగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 'నిరంతరం నేర్చుకుంటూనే మీరు ఈ స్థాయికి చేరుకున్నారు. ఇక్కడి నుంచి మళ్లీ కొత్త విషయాలు నేర్చుకునే సరికొత్త ప్రయాణం ప్రారంభమవుతుంది. మీరు ఎల్లప్పుడూ మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి. కొత్త సాంకేతికతను, కొత్త వ్యవస్థలను అర్థం చేసుకోవాలి. 'మిషన్ కర్మయోగి'ఈ లక్ష్యాన్ని చేరుకోవటంలో మీకు సాయపడుతుంది. ప్రభుత్వం అసలైన బలం పౌరులకు దానిపై ఉన్న నమ్మకమే. ఆ నమ్మకం ఎలా వస్తుందంటే.. పౌరులకు ప్రభుత్వంతో ఎలాంటి అనుభవం ఎదురైందనే దాన్ని వల్ల వస్తుంది. ప్రభుత్వ సేవలో మన తారకమంత్రం ఒక్కటే కావాలి. 'నాగరిక్ దేవో భవ'. పౌరులకు సేవ చేయడమంటే దేశానికి సేవ చేయడమే. మీ పనితీరు వల్ల ఏ పౌరుడి జీవితమైనా సులభతరమైతే, అప్పుడే మీ విజయం మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుంది' అని ప్రధాన మోదీ పేర్కొన్నారు.

### 51 వేల మందికి పైగా నియామక పత్రాలు

20వ రోజ్‌గార్ మేళాలో భాగంగా 51 వేల మందికి పైగా కొత్తగా నియమితులైన యువతకు నియామక పత్రాలు అందించారు. దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులు రెవెన్యూ విభాగం, రైల్వేలు, హోం వ్యవహారాలు, ఆరోగ్యం–కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు, రక్షణ తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో విధుల్లో చేరనున్నారు. ఈ 20వ రోజ్‌గార్ మేళాతో కలిపి ఇప్పటివరకు వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో సుమారు 12.75 లక్షల మంది యువతకు నియామక పత్రాలు అందినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!




**ఢిల్లీ:** కేంద్రం తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోమని, నగదు మాత్రమే తీసుకుంటామని కొందరు వ్యాపారులు బోర్డులు పెడుతున్నారు. ఒకవేళ యూపీఐ పేమెంట్ చేస్తే అదనంగా చెల్లించాలంటున్నారు. ఢిల్లీ శివారులోని ఘజియాబాద్‌లో ఈ తరహా బోర్డులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. పెద్ద వ్యాపార సంస్థలు, ఇ–కామర్స్ సంస్థలతో (పీ2ఎం) చేసే రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి దీనిని అమలు చేయనున్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదనపు ఖర్చును భరించేందుకు వారు ఇష్టపడటం లేదు. ఎండీఆర్ అమల్లోకి వచ్చిన తర్వాత వీలైనంత వరకు నగదునే చెల్లించాలని పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేసేవారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు.

# వ్యవసాయ రంగంలో అనూహ్య మార్పులు

-మొదటిపేజీ తరువాయి

### భారీగా పడిపోనున్న దిగుబడులు

వాతావరణ మార్పుల నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ రంగంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. సూపర్ ఎన్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో లోటు వర్షపాతం కారణంగా వరి పంట సాగు విస్తీర్ణం అంచనాలు తలకిందులు చేస్తూ దిగుబడులు భారీగా పడిపోనున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం కోటి 32 లక్షల 38 వేల 446 ఎకరాలు నిర్దేశించగా, ప్రతికూల వాతావరణ పరిస్థితులు దృష్ట్యా కోటి 24 లక్షల 90 వేల 516 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతోన్నాయి. అంటే ప్రభుత్వం, వ్యవసాయ శాఖ నిర్దేశించిన లక్ష్యంలో 94 శాతం మేర వ్యవసాయ పంటలు సాగవుతోన్నాయి. గత ఏడాది వానాకాలంతో పోలిస్తే ఈ సీజన్‌లో 6 శాతం విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రధాన ఆహార పంట వరి తీసుకుంటే సాధారణ సాగు విస్తీర్ణం 65 లక్షల 95 వేల 645 ఎకరాలు ఉండగా, 55 లక్షల 89 వేల 862 ఎకరాల్లో మాత్రమే సాగవుతోంది. అంటే 85 శాతానికి వరి పరిమితమైంది. అదే గత ఏడాది ఖరీఫ్ కాలంలో మాత్రం లక్ష్యానికి మించి 66 లక్షల 74 వేల 798 ఎకరాల్లో రికార్డు స్థాయిలో సాగైంది.

తాజా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 10 లక్షల 5 వేల 783 ఎకరాలు విస్తీర్ణం వరి సాగు తగ్గిపోయింది. ఈ వానాకాలంలో సానుకూల వాతావరణ పరిస్థితులు పూర్తిగా లేకపోవడంతో 119.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి మాత్రమే వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 45 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం, 20 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కలిపి మొత్తం 65 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు పౌర సరఫరాల సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.

### వచ్చే నెల నుంచి ధాన్యం కొనుగోళ్లు

అక్టోబర్ 15 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్టోబర్ 1 నాటికే అన్ని కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాలు, ఇతర కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేయాలని భావిస్తోంది. మొత్తంగా 8,283 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కోసం సన్నద్ధమవుతోంది.

కేంద్రం గ్రేడ్--ఏ రకం ధాన్యం ధర క్వింటా రూ.2,461, సాధారణ రకం ధాన్యం రూ.2,441 చొప్పున కనీస మద్దతు ధర నిర్ణయించింది. ఈసారి రూ.18,250 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ కార్యాచరణ అమలుచేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు



సమీక్షిస్తున్న తరుణంలో సూపర్ ఎల్?నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావం, కరవు పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో వరి పంట దిగుబడులు 20 శాతం వరకు పడిపోయే అవకాశం కనిపిస్తుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### కారణాలు ఇవేనా?

తెలంగాణ వ్యవసాయ శాఖ తొలుత విడుదల చేసిన అంచనాల ప్రకారం 65 లక్షలకుపైగా ఎకరాల విస్తీర్ణంలో వరి సాగుచేయాల్సి ఉన్నప్పటికీ, నిర్దేశిత లక్ష్యానికి భిన్నంగా ఈసారి 10 లక్షల ఎకరాలకుపైగా విస్తీర్ణం తగ్గిపోయింది. గత ఏడాది వానాకాలం సెప్టెంబర్ నాటికి వరిసాగు విస్తీర్ణం 66 లక్షల ఎకరాలు దాటింది. కానీ, ఈసారి సాగు విస్తీర్ణం 55.89 లక్షల ఎకరాలకు పరిమితం అయింది. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టిసారించడం ఈ భారీ తగ్గుదలకు ప్రధాన కారణమని తెలుస్తోంది. 2025-26 ఖరీఫ్ సీజన్? చివర్లో అనూహ్యంగా 148.3 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి సాధించి రికార్డు సృష్టించింది. 2024 సంవత్సరం జాతీయంగా ఖరీఫ్ వరి 122.77 మిలియన్ టన్నులు నుంచి 2025 ఖరీఫ్ పంట కాలం వరకు 124.5 మిలియన్ టన్నులు పెరిగింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణలో ఏటా వరి పంట సాగు పెరగడంతోపాటు దిగుబడులు కూడా పెరుగుతూ వచ్చాయి. 2019-20 ఖరీఫ్ పంట కాలంలో 72 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి లభించింది. 2024-25 ఖరీఫ్ కాలంలో 135 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన జూన్ 1 నుంచి దేశవ్యాప్తంగా సాధారణం కంటే 15 శాతం తక్కువ వర్షం వర్షపాతం నమోదైంది. కొన్ని రాష్ట్రాల్లో 42 శాతం లోటు ఏర్పడింది.

### ఈ జిల్లాల్లో కరవు పరిస్థితులు

తెలంగాణలో ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట తదితర జిల్లాల్లో కరవు ఛాయలు నెలకొన్నాయి. కృష్ణా, గోదావరి నదుల పరివాహక ప్రాంతాల్లో ప్రధాన జలాశయాలు, నీటి వనరుల్లో ఆశించిన నీటి మట్టాలు లేకపోవడం, ఎగువ రాష్ట్రాల్లో ఆశించిన వర్షాలు కురిసినప్పటికీ వరద నీరు పెద్దగా వచ్చి చేరలేదు. యూరియా కొరత, ఎరువుల యాప్ నిర్వహణ ఇబ్బందులు, రైతుల్లో అవగాహన లేమి వంటి కారణాలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారుగా భారత్? ఉంది. ఉత్పత్తి తగ్గితే ఎగుమతి ధరలు పెరుగుతాయి. ఇప్పటికే ఏడాది గరిష్ఠంగా బియ్యం ధరలు చేరడంతో వినియోగదారుల్లో సర్వత్రా నిరసన, ఆందోళన వ్యక్తమవుతోంది. చిల్లర మార్కెట్లో ప్రీమియం బియ్యం సాంబమసూరి, తెలంగాణ సోనా, జై శ్రీరామ్, హెచ్‌ఎంటీ వంటి సన్న రకాలు రూ.80-100 వరకు పలుకుతున్నాయి. సాధారణ బియ్యం 2014 రిటైల్?లో కిలో రూ.25 గా ఉంటే, ఇప్పుడు రూ.55 - రూ.70 గా ఉంది. సూపర్ ఎల్?నినో నేపథ్యంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల నడుమ కష్టకాలంలో నష్టపోకుండా ఉండేందుకు రైతులు తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర వ్యవసాయ తీరుతెన్నులు పూర్తిగా మార్చివేసింది. తాజా ఖరీఫ్ సీజన్ గణాంకాలు భవిష్యత్తు సాగు పద్ధతులకు పాఠంగా నిలుస్తున్నాయని చెప్పవచ్చు.

# 70 రూపాయిలకు చేరిన ఉల్లి

**హైదరాబాద్ :** రెండు నెలల క్రితం వంద రూపాయలకు ఐదు కిలోల చొప్పున ఉల్లిపాయలను విక్రయించారు. ట్రాలీ ఆటోల మీద వీధి వీధి తిరిగి మరీ సరసమైన ధరలకే ప్రయివేట్ వ్యక్తులు ఉల్లిపాయలను విక్రయించారు. కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. అవే ట్రాలీ ఆటోల మీద కిలో రూ.70 చొప్పన విక్రయిస్తున్నారు. పరిస్థితి చూస్తుంటే ఉల్లి ధర త్వరలోనే సెంచరీకి చేరువయ్యేలా ఉంది. ఉల్లి ధరల ఇంతలా పెరగడానికి కారణమేంటి? వంటల్లో ఉల్లికి ప్రత్యామ్నాయమేంటో చూద్దాం.వంటింట్లో అత్యవసరమైన ఉల్లిపాయ ధరలు గత కొంత కాలంగా భారీగా పెరుగుతున్నాయి. రిటైల్ మార్కెట్లో ఉల్లిపాయల ధర కిలో రూ.70కి చేరుకుంది. పంట దిగుబడి తగ్గడం, మార్కెట్లో సరఫరా తగ్గడంతో ఉల్లి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. జులై వరకు హైదరాబాద్‌లో రూ.100కు 4 లేదా 5 కిలోల ఉల్లిపాయలను రోడ్ల పక్కన ట్రాలీ ఆటోల్లో ఉంచి విక్రయించేవారు. కానీ ఇప్పుడు అదే చోట, అదే ట్రాలీ వాహనాల్లో కనిష్టంగా రూ.200కు 3 కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. ఈ చొప్పున చూస్తే ఉల్లి ధరలు ఒక్కటెండు నెలల్లోనే ఎంతా పెరిగాయో అర్థం చేసుకోవచ్చు.ఏపీ ప్రభుత్వం ఉల్లి ధరల భారం సామాన్యుడిపై పడకుండా చూడటం కోసం రైతు బజార్లలో రూ.35 కిలో చొప్పున విక్రయించే ప్రయత్నాలు చేస్తోంది. కేంద్రం ధరల స్థిరీకరణ నిధి ద్వారా 1 లక్షా 21 వేల టన్నుల బఫర్ స్టాక్‌ను మార్కెట్లోకి రిలీజ్ చేస్తోంది. అయితే ఇవి అందరికీ చేరడం లేదు. మరోవైపు వ్యాపారులు కృతిమ కొరతను సృష్టించి పరిస్థితిని సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉల్లి ధరల సెగ తగులుతోంది.హైదరాబాద్‌లోని మలక్‌పేట మార్కెట్లో క్వింటాల్ ఉల్లి రూ.5500 వరకు పలుకుతోందని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌కు మహారాష్ట్ర నుంచి



మాత్రమే ఉల్లి సరఫరా అవుతోంది. రోజుకు 5-6 వేల క్వింటాళ్ల వరకు విక్రయిస్తున్నామని వ్యాపారులు చెబుతున్నారు. సాధారణ రోజుల్లో మలక్‌పేట మార్కెట్‌కు గరిష్టంగా 8 వేల క్వింటాళ్ల వరకు ఉల్లిపాయలు వస్తుంటాయి. సీజన్లో రోజుకు 12 వేల టన్నుల నుంచి 15 వేల టన్నుల ఉల్లిపాయలు వచ్చే సందర్భాలు కూడా ఉంటాయి.ఉల్లి దిగుబడి ఎక్కువగా వస్తే రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. దిగుబడి తగ్గితే ధరలు పెరిగి సామాన్యులపై భారం పడుతోంది. గత ఏడాది అక్టోబర్‌లో ఏపీలోని తాడేపల్లిగూడెం మార్కెట్లో కడప జిల్లా నుంచి వచ్చిన ఉల్లి పంటను కిలో కేవలం రూ.5-10 చొప్పున కొనుగోలు చేశారు.ఉల్లి ధరలు పెరగడానికి పంట దిగుబడి తగ్గడంతోపాటు.. సరైన పంట నిల్వ సదుపాయాలు లేకపోవడం కూడా కారణమే. కోల్డ్ స్టోరేజీ సదుపాయాలు లేకపోవడంతో తేమ కారణంగా నిల్వ చేసిన ఉల్లిపాయల్లో 30 శాతానికిపైగా కుళ్లిపోయే అవకాశం ఉంది. దీని వల్ల పంట వృథా అవుతోంది. రవాణా ఛార్జీలు, అక్రమ నిల్వలు, పాత పంట నిల్వలు అయిపోయి కొత్త పంట మార్కెట్‌కు రాకపోవడం, అంతర్జాతీయ డిమాండ్ లాంటి అంశాలు కూడా ఉల్లి ధరలు పెరగడానికి కారణం అవుతాయి.

## వరంగల్ నుంచి కరీంనగర్‌కు ఇకపై 40 నిమిషాల్లోనే వెళ్లొచ్చు!



ఇప్పటి వరకు 72 కిలోమీటర్ల దూరం 2 వరసల మార్గం, గంటన్నర సమయం, ఎన్నో సమస్యల మధ్య ప్రయాణం. కట్ చేస్తే ప్రస్తుతం 68 కిలోమీటర్లకు తగ్గిన దూరం, 4 లేన్లతో మార్గం, 40 నిమిషాలే ప్రయాణ సమయం! కీలక నగరాలైన వరంగల్-కరీంనగర్ మధ్య నిర్మించిన జాతీయ రహదారి 563 ప్రత్యేకతలు ఇవి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముస్తాబవుతున్న ఈ నేషనల్ హైవే త్వరలోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ఫలితంగా రెండు నగరాల మధ్య ఎలాంటి ఇబ్బంది లేకుండా వాహనాల రాకపోకలు సాగనున్నాయి. మరి ఈ హైవేలో ఇంకా ఎలాంటి ప్రత్యేకతలు ఉన్నాయి? రహదారి భద్రతా ప్రమాణాలు ఏ మేరకు అమలు చేయనున్నారో పూర్తి వివరాలు తెలుసుకుందాం.

### అత్యాధునిక రవాణా వ్యవస్థల ఏర్పాటు

రాష్ట్రంలో సూపర్ ఫాస్ట్ వేగంతో ప్రయాణించే మరో జాతీయ రహదారి త్వరలోనే అందుబాటులోకి రానుంది. వరంగల్-కరీంనగర్ మధ్య కొత్తగా నిర్మించిన ఎన్?హెచ్-563 రహదారిపై త్వరలోనే వాహనాలు పరుగులు పెట్టనున్నాయి. భారతమాల పరియోజన పథకం కింద జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్?హెచ్?ఏఐ) దాదాపు 1,647 కోట్లతో 68 కిలోమీటర్ల జాతీయ రహదారిని నిర్మించింది. రహదారి భద్రతకు పెద్దపీట వేసేలా అత్యాధునిక సౌకర్యాలతో రోడ్డు నిర్మాణం చేపట్టింది. ఈ జాతీయ రహదారి వెంట సీసీ కెమెరాలు, సోలార్ ప్యానెళ్లు, సమాచారం అందించే క్యూఆర్ కోడ్‌లు, వీడియో ఇన్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్, ఆటోమేటిక్ చలాన్ సిస్టమ్ వంటి అత్యాధునిక రవాణ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. ఏడు మండలాల పరిధిలో మొత్తం 30 గ్రామాల గుండా రహదారి సాగుతుంది. ఆయా ప్రాంతాల్లో మొత్తం సుమారు 56 కిలోమీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేశారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా పనిచేసే అడ్వాన్స్?డ్ ట్రాఫిక్ మేనేజ్?మెంట్ సిస్టమ్ (ఏటీఎమ్ఎస్) విధానాన్ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా రహదారిపై ఉండే సీసీ కెమెరాలు 360 డిగ్రీల్లో నిఘా ఉంచుతూ ఎక్కడైనా వాహనాలు ఆగినా, ప్రమాదం జరిగినా వెంటనే కంట్రోల్? రూమ్‌కు సమాచారం అందిస్తాయి. ఒకవేళ ప్రమాదం జరిగితే వెంటనే అక్కడికి అంబులెన్స్, క్రేన్‌లను పంపించేలా సదుపాయం కల్పించారు. "నాలుగు వరుసలు, 68కిలోమీటర్ల పొడవుతో నిర్మితమవుతున్న వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారి-563ని రూ.1,647 కోట్లతో నిర్మిస్తున్నాం.

## కొత్త గేట్‌వే విమానాశ్రయం

-మొదటిపేజీ తరువాయి

అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ విమానాశ్రయం కలను నిజం చేయలేకపోయిందన్న రేవంత్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కేవలం తమ కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారని వ్యాఖ్యానించారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇప్పుడు వరంగల్ ఎయిర్‌పోర్ట్ కల సాకారం అవుతోందని స్పష్టం చేశారు. మామునూరు విమానాశ్రయం భూసేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్ల కేటాయించడంతో పాటు అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు.

ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణ రాష్ట్రానికి కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

### రెండు పేర్లను సూచించిన సందీప్ రెడ్డి వంగా

సొంతూరు వరంగల్‌కు అంతర్జాతీయ విమానాశ్రయం రావడం ఎంతో సంతోషంగా ఉందని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెలిపారు. విమానాశ్రయానికి తాను రెండు పేర్లను సూచించాలనుకుంటున్నానని అన్నారు. "రుద్రమ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కాకతీయ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అని సూచించారు. విమానాశ్రయానికి వరంగల్ ఘనమైన వారసత్వాన్ని, సాంస్కృతిక స్ఫూర్తిని ప్రతిబింబించే పేరును పెట్టడం నిజంగా ఎంతో అర్థవంతంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇందుకు కృషి చేసి, విమానాశ్రయం కలను వాస్తవంలోకి తెచ్చిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

### పర్యావరణ అనుమతులే ఆలస్యం

రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ వెళ్లిన సందర్భంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడితో భేటీ అయ్యారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటులో మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన రామ్మోహన్‌నాయుడు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులతో సమీక్ష చేశారు. పర్యావరణ అనుమతుల అంశం కూడా చర్చకు వచ్చింది. ఇప్పటికే ఏఏఐ అధికారులు సంబంధిత పత్రాలతో దరఖాస్తు సమర్పించిన నేపథ్యంలో త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు.

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో ట్విస్ట్..

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ సమీపంలోని ప్రభుత్వ భూముల సర్వేలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో ఉన్న 388 ఎకరాల భూమిపై రెవెన్యూ, సర్వే అధికారులు చేపట్టిన సర్వే మూడో రోజుకు చేరుకోగా, ఈ వివాదంలోకి పొరుగున ఉన్న వెంకటాపూర్ గ్రామస్థులు ప్రవేశించారు. సర్వే చేస్తున్న భూమిలో తమ వాటా కూడా ఉందని వారు కొత్త వాదనను తెరపైకి తెచ్చారు. వివరాల్లోకి వెళితే, సర్వే నంబర్ 325 కింద ఉన్న మొత్తం 388 ఎకరాల భూమిలో కేవలం 250 ఎకరాలు మాత్రమే ఎర్రవల్లికి చెందినవని, మిగిలిన సుమారు 180 ఎకరాలు తమ వెంకటాపూర్ గ్రామ పరిధిలోకి వస్తాయని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు పొరపాటున తమ గ్రామ పరిధిలోని భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్‌లో కలిపారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఖస్రా, సేత్వార్ పహాణీ వంటి పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా సర్వేను పక్కాగా నిర్వహించి, తమ భూమిని గుర్తించి వేరు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, అధికారులు తమ సర్వే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ భూమిని ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులను గుర్తించే పనిలో భాగంగా వారికి నోటీసులు జారీ చేయడం ప్రారంభించారు. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, శనివారం ఒక్కరోజే సుమారు 50 మందికి నోటీసులు అందజేశారు. నిర్దేశిత తేదీల్లో రైతులు తమ భూముల వద్దకు వచ్చి, సంబంధిత వివరాలు అందించాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి నాలుగు దశల్లో సర్వేను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయ్యాక, క్షేత్రస్థాయిలో ప్రస్తుతం భూమిని సాగు చేస్తున్న, అనుభవంలో ఉన్న రైతులను గుర్తించేందుకు 'ఎంజాయ్‌మెంట్ సర్వే' కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అయితే, వెంకటాపూర్ గ్రామస్థుల వాదనతో ఈ సర్వే ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. రెండు గ్రామాల మధ్య నెలకొన్న ఈ సరిహద్దు వివాదాన్ని అధికారులు ఎలా పరిష్కరిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పక్కదారి

హైదరాబాద్ నగరంలో పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బోగస్ అడ్మిషన్లతో ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలతో అధికారులు సోదాలు చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారని వివిధ కళాశాలలపై ఆరోపణలున్నాయి. దీంతో బయోమెట్రిక్, సిబ్బంది వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఇబ్రహీంపట్నంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలతో పాటు పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో విజిలెన్స్ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పలు విద్యాసంస్థల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నంలోని గురునానక్ యూనివర్సిటీలో ఈ రోజు ఉదయం నుంచి అధికారులు తనిఖీలు జరుపుతున్నారు. ఈ తనిఖీల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య, కళాశాల రికార్డులు, ప్రవేశాల వివరాలు, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన డేటా తదితర అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## జన్వాడ ఫాంహౌస్.. నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే: కాంగ్రెస్ ఎంపీలు

**జన్వాడ ఫాంహౌస్ ను పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీలు**

**ఈ ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవన్న ఎంపీ చామల**

**అసలు యజమాని ఎవరనే దానిపై అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్య**




రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్ గా ఆరోపణలు) కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం ఈరోజు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి... జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని సంచలన ఆరోపణలు చేశారు. ఇంత పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన ఈ ఫాంహౌస్ భూముల వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు దాగి ఉన్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్ స్నేహితుడైన ప్రదీప్ రెడ్డి పేరుతో ఈ భూములు ఉన్నప్పటికీ, అసలు యజమానులెవరనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో సత్యం రామలింగరాజుకు చెందిన భూముల్లోనే ఈ ఫాంహౌస్ నిర్మించారని, శతభిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో ఉన్న ఈ స్థలాల్లో కేటీఆర్ అర్ధాంగి శైలిమతో పాటు ఆయన అత్తగారి పేరిట కూడా భూములు ఉన్నాయని ఆరోపించారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్న హయాంలో తన అధికార దుర్వినియోగానికి పాల్పడి ఈ అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహించారని, గతంలో ఈ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ కెమెరా ఎగురవేసినందుకు రేవంత్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించిన విషయాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు.



## నాని 'ది ప్యారడైజ్' సినిమాలో 'పొడుస్తున్న పొద్దుమీద'?

నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మాస్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్'. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేయగా, తాజాగా మ్యూజికల్ ఫీస్ట్‌కు సంబంధించిన ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతంలో రాబోతున్న పాటల జాబితా నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ఉద్యమ గీతంగా కోట్లాది మంది ప్రజల హృదయాలను హత్తుకున్న ప్రసిద్ధ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అమూల్యమైన గీతం 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా...' పాటను ఈ సినిమాలో ఉపయోగిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే 'ఆయా షేర్', 'ఏష నాగుల' పాటలతో పాటు ఈ ఐకానిక్ ఫోక్ సాంగ్ కూడా సినిమాలో చోటు చేసుకుంటే, థియేటర్లలో ప్రేక్షకుల ఊపు చూసి థియేటర్లు ఊగిపోవడం ఖాయమని సినీ వర్గాలు అంటున్నాయి. అనిరుధ్ మ్యూజిక్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్, నాని మాస్ పెర్ఫార్మెన్స్‌కు తోడు ఈ ఫోక్ సాంగ్ తాలుక వైబ్స్ తోడైతే సిల్వర్ స్క్రీన్ మీద రికార్డులు తిరగరాయడం పక్కా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై చిత్రయూనిట్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇవి కేవలం రుమర్స్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## రా అండ్ రస్టిక్‌గా ఆశిష్ గాంధీ 'డానీ'.. అంచనాలు పెంచుతున్న ఫస్ట్ స్ట్రైక్ గ్లింప్స్!





టాలీవుడ్ ప్రేక్షకులను ఎంతగానో అలరించేందుకు మరో రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సిద్ధమవుతోంది. ఆశిష్ గాంధీ హీరోగా, కళ్యాణ్‌జీ గోగణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'డానీ'. రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్లపై రిజ్వాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన 'ఫస్ట్ స్ట్రైక్' టీజర్ తాజాగా విడుదల కాగా, సినిమాపై అంచనాలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరాయి. టీజర్ ఆరంభంలోనే "నువ్వు బీచ్‌కి ఎప్పుడూ ఒంటరిగా వస్తావా?" అని హీరోయిన్ అడిగే ప్రశ్నకు, హీరో చెప్పే బోల్డ్ ఆన్సర్ యూత్ ఆడియెన్స్‌ను ఇన్‌స్టంట్‌గా కనెక్ట్ చేసేలా ఉంది. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో కేవలం రొమాన్స్ మాత్రమే కాకుండా, థ్రిల్ గొలిపే యాక్షన్ సన్నివేశాలకు కూడా పెద్ద పీట వేసినట్లు స్పష్టమవుతోంది. బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే విజువల్స్, నటీనటుల గ్లామర్ అప్పీల్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఇప్పటికే దర్శకుడు కళ్యాణ్‌జీ గోగణ, హీరో ఆశిష్ గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన 'నాటకం', 'కళింగ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించాయి. ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ హ్యాట్రిక్ కొట్టడానికి 'డానీ'తో వస్తుండటంతో సినీ వర్గాల్లోనూ మంచి బజ్ ఏర్పడింది. ఈ చిత్రంలో సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ పరంగా కూడా 'డానీ' ఫస్ట్ స్ట్రైక్ అత్యున్నత ప్రమాణాలతో నిలిచింది. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ చాలా రిచ్‌గా, కలర్ ఫుల్‌గా ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విజువల్స్‌ను మరింత ఎలివేట్ చేసేలా బీజీఎం అదరగొట్టింది. ఖుషి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి మణికాంత్ ఎడిటర్‌గా, రామ్ సుంకర, కళ్యాణ్‌జీ గోగణ యాక్షన్ కొరియోగ్రాఫర్లుగా వర్క్ చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను మేకర్స్ విడుదల చేయనున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి అక్టోబర్ నెలలో ఈ సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. రా అండ్ రస్టిక్ ఎలిమెంట్స్‌తో రాబోతున్న ఈ 'డానీ' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!




# విజయ్ వారసుడి అరంగేట్రం.. 'సిగ్మా' ట్రైలర్‌తో అదరగొట్టిన జేసన్ సంజయ్, సందీప్ కిషన్!

తమిళనాడు సీఎం స్టార్ హీరో దళపతి విజయ్ వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్న జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ట్రైలర్ చూస్తే.. ఇది పూర్తిగా గ్యాంబ్లింగ్, డ్రగ్స్ మరియు ఒక మనీ హైస్ట్ నేపథ్యంలో సాగే రంగుల ప్రపంచం చుట్టూ తిరిగే పర్ఫెక్ట్ యాక్షన్ డ్రామాగా రూపొందినట్లు స్పష్టమవుతోంది. ఇందులో సందీప్ కిషన్ ఒక వైవిధ్యమైన రేడియో జాకీ పాత్రలో కనిపిస్తూనే, మరోవైపు అండర్ వరల్డ్ డాన్‌గా చెలరేగుతున్న సంపత్ రాజ్ సామ్రాజ్యాన్ని దెబ్బకొట్టే సాహసోపేతమైన మిషన్‌లో కనిపించడం విశేషం. ట్రైలర్ అంతటా కనిపిస్తున్న విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, సంపత్ రాజ్, శివ్ పండిట్, ప్రముఖ కొరియోగ్రాఫర్-నటుడు రాజు సుందరం తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో మెప్పించనున్నారు. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ 'లైకా ప్రొడక్షన్స్' పతాకంపై సుభాస్కరన్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందిస్తున్న బాణీలు, నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి, అన్ని హంగులను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మహాత్మా గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2, 2026 న తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూట్యూబ్ తో పాటు అన్ని సోషల్ మీడియా వేదికలపై టాప్ ట్రెండింగ్‌లో దూసుకుపోతూ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# హాలీవుడ్‌లో నటించాలని ఉంది.. ఆ సినిమాలో నాకు ఛాన్స్ ఇవ్వండి: విజయ్ సేతుపతి



టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా తన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తన కెరీర్ మరియు రాబోయే ప్రాజెక్ట్‌ల గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఇటీవల నిథిలన్ స్వామినాథన్ తనకు 'మహారాజా 2' కథను వినిపించారని, ఆ కథ వినగానే తనకు ఎంతగానో నచ్చిందని ఆయన వెల్లడించారు. నిథిలన్ ఒక అద్భుతమైన దర్శకుడని ప్రశంసించిన విజయ్ సేతుపతి, మొదటి భాగం 'మహారాజా' విడుదల కాకముందు కొందరు ఈ సినిమాపై నమ్మకం ఉంచలేదని, కానీ తాను మాత్రం సినిమా విజయం సాధిస్తుందని గట్టిగా నమ్మానని గుర్తుచేసుకున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా హాలీవుడ్ నుంచి ఓ భారీ ఆఫర్ రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల నిర్మాత తనకు ఫోన్ చేసి 'మహారాజా' సినిమాను హాలీవుడ్‌కు అమ్మేశామని చెప్పారని, ఆ చిత్రంలో హాలీవుడ్ స్టార్ నటుడు మాథ్యూ మెక్‌కానగీ నటించబోతున్నారని తెలిపారన్నారు. ఈ విషయం విన్న వెంటనే తాను ఎంతో థ్రిల్ అయ్యానని, నిర్మాతతో మాట్లాడుతూ 'ఒక సినిమాలో నేను ఉచితంగా నటిస్తాను.. కానీ ఆ హాలీవుడ్ రీమేక్‌లో నాకు కూడా ఒక చిన్న పాత్ర ఇప్పించండి.. నేను అక్కడికి వెళ్లి నటిస్తాను' అని సరదాగా అన్నట్లు విజయ్ సేతుపతి తెలిపారు. తనకు మొదటి నుంచీ హాలీవుడ్‌లో నటించాలనే బలమైన కోరిక ఉందని, తన సినిమా అక్కడకు చేరుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందని ఆయన మనసులోని మాటలను బయటపెట్టారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512